ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 14, ఆగష్టు 2025 | 16 పేజీలు

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా..
# కుండపోత
## నిండుకుండలా ప్రాజెక్టులు





అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

మంత్రులు తుమ్మల, పొంగిలేటి

పొంగి ప్రవహిస్తున్న పాలవాగు

ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రజాజీవనం స్పందించిపోయింది మరో రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది ఉమ్మడి జిల్లాను ప్రభుత్వం రెడ్ అలర్ట్ గా ప్రకటించింది అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా చూడాలని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగలేటి శ్రీనివాస్ రెడ్డిలు ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు

2 లో..



8 లో..

## రామాలయ అభివృద్ధి పనులపై కలెక్టర్ ఆరా

ఆర్కిటెక్ సూర్యనారాయణ డిజైన్ పరిశీలన

చారిత్రక, పౌరాణిక కట్టడాలు కదపకుండా పనులు

మరొకసారి ఆర్కిటెక్, అర్చకులతో సమావేశం నిర్వహించి నిర్ధారణకు వస్తాం

రామయ్య భూములు రక్షించేలా చర్యలు

మాఢ వీధుల విస్తరణకు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు : కలెక్టర్ జితేష్



# సీతారామ.. లొసుగుట్లు

సిల్ట్‌తో పూడిపోయిన అండర్ టన్నెల్స్

నాసిరకపు నిర్మాణాలు

ట్రైల్ రన్ కే బయటపడిన నిర్మాణ లోపాలు

నాణ్యతకు తిలోదకాలు

16 లో..

పైన కాలువ నీళ్ల స్లాబు లీకై టన్నెల్స్‌లోకి

అశ్వాపురం మండలంలో కుమ్మరిగుడెం వద్ద నుండి గోదావరి నీటిని ఒడిసిపట్టి భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం,మహబూబాద్ తదితర మూడు జిల్లాల భూములకు సాగునీరు అందించే క్రమంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పనుల్లో నాసిరకపు నిర్మాణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.గత ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టు ను 4,15,621 ఎకరాలకు సాగునీటిని,మరో,3,89,366ఎకరాల ఆయకట్టు స్థిరీకరించటానికి చేపట్టారు.గతంలో ఈ ప్రాజెక్టు వ్యయం 13,057.98 కోట్లకు అంచనా వేసి నిర్మాణం చేశారు.

అశ్వాపురం, ప్రభాతవార్త

### ఆదిలోనే హంసపాదు

సీతారామ ప్రాజెక్టు ద్వారా బిజీ కొత్తూరు పంప్ హౌస్ నుండి నీటిని ఎత్తి పోసాక నీళ్ల వెళ్లే ప్రాజెక్టు కాలువను అశ్వాపురం మండలంలో కాకతీయుల ప్రసిద్ధి గాంచిన తుమ్మల చెరువు ఆయకట్టు రైతుల భూముల మధ్యలోంచి నిర్మాణం చేశారు.ప్రాజెక్టు కాలువ పై భాగంలో సుమారు 2000 ఎకరాల్లో గుట్టల మధ్య విస్తరించి ఉన్న తుమ్మల చెరువు నిండితే వెళ్ళే అలుగు నీళ్ళని గోదావరి నదిలో కలిసే ఒక కాలువకు మళ్లిస్తారు.ఈ కాలువ మీదుగా ప్రాజెక్టు కాలువను నిర్మాణం చేశారు.ప్రాజెక్టు కాలువ కింద అండర్ టన్నెల్స్ 8 బ్లాక్ లు నిర్మించి ఆ నీళ్లను



2వ పేజీలో...

## అడవులను సంరక్షించుకుంటూనే
# అభివృద్ధి పనులు చేపట్టాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నెల రోజులలో డొంక రోడ్లు పూర్తి స్థాయిలో మంజూరు

గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

పోడు భూములలో గిరిజన రైతులు ఆయిల్ పామ్ పంట పండించాలి

రఘునాధపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 13 ప్రభాతవార్త

అడవులను సంరక్షించుకుంటూనే ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాధపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి

## పెళ్లింట విషాదం

రోడ్డు ప్రమాదంలో పెళ్లికూతురు అన్నయ్య, పెదనాన్న మృతి

తిరుమలయపాలెం, ఆగస్టు 13 (ప్రభాత వార్త)

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన దొండేటి.సాయి రంజిత్ (33) , తిరుమలాయపాలెం



2వ పేజీలో...

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కుండపోత

(మొదటి పేజీ తరువాయి..)

ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంత ప్రజానీకాన్ని మైదాన ప్రాంతా లకు తరలించాలని వరద నీరు నిలవకుం డా జాగ్రత్తలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లను కోరారు ఉద్యోగులు ఎవరికి సెలవులు ఇవ్వద్దని అందరూ విధి నిర్వహణలో ఉండాలని హితవు పలికారు చెరువులు కుంటలు కాలువలకు గళ్ళు పడకుండా ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు ఎక్కడైనా చెరువులు కుంటలు కాలువలకు గళ్ళు పడితే వెంటనే పూడ్చివేయాలని వివరించారు ఖమ్మం జిల్లాలో 39 మిల్లీమీటర్ల వర్షపాతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 12 మిల్లీమీటర్ల వర్షం నమోదయింది ఉమ్మడి జిల్లాలోని ఎర్రుపాలెం మండలంలో 54 మిల్లీమీటర్లు నేలకొండపల్లిలో 16.4 నగర్లో 16.2 ముదిగొండలో 13.4 పినపాకలో 27.3 ఇల్లందులో 15 మణుగూరులో 24 దమ్మపేటలో 40 ఇల్లందులో 15.3 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది మున్నేరు నీటి ప్రవాహం పెరగటంతో ఖమ్మం సీపీ సునీల్ దత్ ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో పాటు అధికార యంత్రాంగం ఆ ప్రాంతాలను పరిశీలించారు.

మున్నేరు పరివాహ ప్రాంతంలో ఉన్న లోతట్టు ప్రాంతవాసులు వెంటనే ఖాళీ చేయాలని భారీ వర్షాల వల్ల వరద ఉధృతి పెరిగి ఇళ్ళలోకి నీరు వచ్చే ప్రమాదం ఉందని వాళ్ళు హెచ్చరించారు భారీ వర్షాల వల్ల మీడియం మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులోకి నీరు చేరడంతో నిండిపోయాయి ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్టులైన పాలేరు వైరా లంకాసాగర్ బేతపల్లి తాలిపేరు ప్రాజెక్టులు పొంగి ప్రవహిస్తున్నాయి చెరువులు కుంటలలో నీరు చేరడంతో మత్తడి పొంగి పొరుతున్నాయి వర్షాల కారణంగా మధిర సమీపంలోని పాలెం వాగు పొంగి ప్రవహించడంతో కృష్ణాపురం సిరిపురం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయిదింతో ఆ ప్రాంత ప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకు భయపడి ఇళ్ల నుంచి బయటకు రావడానికి సైతం ప్రజలు భయపడిపోతున్నారు పట్టణాలలో డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తున్నాయి రోడ్లపైకి మురుగునీరు చేరటంతో దుర్వాసన వెదజల్లుతుంది కొన్ని ప్రాంతాలలో సాగులో ఉన్న వరి పొలాలు వరద ప్రవాహానికి కొట్టుకుపోవటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు



## మంత్రి తుమ్మలను కలిసిన సబ్ కలెక్టర్

దమ్మపేట రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త :

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లి లోని ఆయన నివాసంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సందర్భంగా ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మంత్రి తుమ్మల సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. ఆయన వెంట సత్తుపల్లి తాహసిల్దార్ సత్యనారాయణ ఉన్నారు.

## అడవులను సంరక్షించుకుంటూనే అభివృద్ధి పనులు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో అవసరమైన దొంక రోడ్లను నెల రోజుల్లో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సొంత జాగా ఉండి గుడిసెల్లో, వర్షాలకు కురుస్తున్న ఇండ్లలో ఉంటున్న నిరుపేదలకు, తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని అన్నారు. కొత్తగా అడవుల ఆక్రమణకు ఎవరు పాల్పడటానికి వీలు లేదని అన్నారు. గిరిజన రైతులు పోడు భూములలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలో మంచి విద్య అందించే ప్రముఖ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులు మానవీయ కోణంలో ఆలోచిస్తూ పేదల జీవితాల కోసం పని చేయాలని అన్నారు. 3 నెలల కాలంలో 30 కోట్లతో రోడ్లు నిర్మించామని అన్నారు. అడవుల నరికి వెతకు తాను వ్యతిరేకమని, అడవి ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. అడవుల నరికివేత వల్ల గ్రామాలలో కోతుల సమస్య పెరిగి పోయిందని అన్నారు. భూమి మీద అందరం బ్రతకాలని అన్నారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించిన పొలాలలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. బుగ్గ వాగు నుంచి కూడా మండలంలో 30 చెరువులు నింపేలా చర్యలు చేపడతామని అన్నారు. ఆయిల్ పామ్ పంటతో అంతర్ పంటలను వేసుకొని ఆదాయం సంపాదించుకోవచ్చని అన్నారు. పేద ప్రజలకు రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. 2 కోట్ల రూపాయలతో దొనబండ నుంచి గణేశ్వరం వరకు రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఖమ్మం నగరం మరింత దగ్గర అవుతుందని అన్నారు. అటవీ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. 3 నెలల కాలంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న భూ సమస్యలను ఐటీడీఏ, రెవెన్యూ, అటవీ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ఖమ్మం ఆర్డిఓ నరసింహా రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, మండల కాంగ్రెస్ కన్వీనర్ దీప్లా నాయక్ ఖమ్మం ఆత్మ చైర్మన్ గిరిశాల చిన్న వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరజవాన్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంజుల మదన్‌లాల్

కారేపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త:



దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ అనిల్ నాయక్ అంత్యక్రియల్లో వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సతీమణి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు బానోతు మంజుల మదన్ లాల్ బుధవారం పాల్గొన్నారు.వీరజవాన్ అనిల్ కుటుంబసభ్యులను,భార్య రేణుకను మంజుల మదన్ లాల్ పరామర్శించారు.అనిల్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.మంజుల వెంట సింగరేణి మాజీ జెడ్పిటిసిలు ఉన్నం వీరేందర్,వాంకుడోత్ జగన్,మాజీ సర్పంచులు అజ్మీరా నాగేశ్వరరావు, గుగులోతు సక్రు నాయక్,ఇస్లావత్ సుజాత,జర్పల శాంతి,బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి జడల దొంకెన రవీందర్,కిలారి కిరణ్,పాముల వెంకటేశ్వర్లు,జడల వెంకటేశ్వర్లు,అజ్మీరా నరేన్,జర్పల హచ్చు,బానోతు మోహన్,ధారావత్ వికాస్, జుంకిలాల్,తెల్లగర్ల రామారావు,సోమందుల నాగరాజు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లింట విషాదం

(మొదటి పేజీ తరువాయి..)



గ్రామానికి చెందిన కొండబాల. శ్రీనివాస్ (64) ఇద్దరు కలిసి సాయి రంజిత్ చెల్లి సాయి మనీషా వివాహం సూర్యాపేట జిల్లా దామరచర్ల కు చెందిన వ్యక్తితో వివాహం నిశ్చయంకాగా ఈ నెల14 బుధవారం ఖమ్మం నాయుడుపేట పి.వి.ఆర్ గార్డెన్ లో 11 గంటలకు జరగనుండగా, ఈ నేపథ్యంలో అత్తవారికి తలంబ్రాల చీర బంగారు అబరుణాలు ఇచ్చేందుకు సాయి రంజిత్ పెదనాన్న కొండబాల. శ్రీనివాస్ తో కలసి కారులో వెళుతుండగా ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొనడంతో సాయి రంజిత్ ,శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. కారు పూర్తిగా ప్రమాదంలో ముందు భాగం నుజ్జు కావడంతో కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను హైవే పోలీసులు వెలికి తీసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. తెల్లవారితే శుభకార్యం జరగాల్సిన ఇంట్లో రోడ్డు ప్రమాదం విషాదం నింపడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులుకన్నీటి పరితయం అయ్యారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల వినియోగదారులు తస్మాత్ జాగ్రత్త

### -లైన్ లు తెగిపడిన, స్తంభాలు విరిగిపడి సమాచారం తెలియజేసి సహకరించండి

### -కొత్త లింగాల ట్రాన్స్ కో ఏ ఈ ఎన్.శ్రీనివాసులు

కామేపల్లి,ఆగస్టు 13 ప్రభాతవార్త:



విద్యుత్ ప్ర మాదాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని కామేపల్లి మండలం కొత్త లింగాల ట్రాన్స్ కో ఏ ఈ ఎన్.శ్రీనివాసులు బుధవారం కోరారు.భారీ వర్షాల దృష్ట్యా విద్యుత్ అంతరాయాలు ఏర్పడిన,లైన్లు తెగిపడ్డన,స్తంభాలు విరిగిన సబ్ స్టేషన్ నెంబర్లకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందజేసి సహకరించాలని కోరారు.కొత్తలింగాల87124 83571,పొన్నేకల్ 87124 83580,కామేపల్లి 8712483574,ముచ్చర్ల8712483579,టోల్ ఫ్రీ నెంబర్ 1912 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందజేసి సహకరించాలని ఏఈ శ్రీనివాసులు కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందన్నారు.

## బాలికల జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త :



మండల పరిధిలోని అంకంపాలెం ట్రైబల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశా లను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో నాణ్యమైన భోజనం ఇస్తున్నారా లేదా వసతులను గురించి విద్యార్థినులతో మాట్లాడి హాస్టల్లోని లోపాలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాసిరకంగా ఉండటంతో వంటకు ఉపయోగించే కూరగాయలను పరిశీలించి నాణ్యత లేకపోవడంతో తీవ్రంగా మందలించారు . కళాశాల సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులను ఆదేశించారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి లో ధర్నా

### నిబంధనలను తొలగించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని డిమాండ్

**కామేపల్లి, ఆగస్టు 13 ప్రభాత వార్త:**




కామేపల్లి లో రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.ప్రభుత్వం వివిధ రకాల నిబంధ నలను తొలగించి రైతులకు సరిపడా యూరియా ను అందజేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు.డిమాండ్లతో కూడిన మెమోరండంను ఏఓ బి.తారా దేవి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు అందజేశారు.అనంతరం రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ రైతులకు సరిపడా యురియాను అందుబాటులో ఉంచాలని లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాదావత్ శ్రీనివాస్,రైతు సంఘం మండల అధ్యక్ష కార్య దర్శులు బాల కృష్ణ,సకినాల శ్రీనివాస్,బావు సింగ్,దుగ్గి అనంతరాములు,ఎట్టి రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కురుస్తున్న వర్షాలు వరద నీటిలో మునిగిన పంట పొలాలు

**నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన వాయుగుండం కారణంగా రెండు రోజులుగా జోరుగా కురుస్తున్న వర్షాల వలన నేలకొండపల్లి మండలం లోని బాలసముద్రం చెరువు, కట్టలమ్మ చెరువు, నిదానం కొత్తువలు నిండి పోయి అలుగులు పారుతూ వాటి పరిధి లోని వరి నాట్లు వేసిన పంట పొలాలు వరద నీటిలో మునిగిపోయాయి. ఎంతో వ్యయ, ప్రయాసలకు ఓర్చి వరి నాట్లు వేసుకున్న పంట పొలాలు వరద నీటి ముంపుకు గురి కావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 300 ఎకరాల వరి నాట్లు వేసిన పంట పొలాలు వరద నీటిలో మునిగి పోయాయని రైతులు చెబుతున్నారు. కొద్ది రోజుల క్రితం వేసిన వరి నాట్ల పొలాలతో పాటు గత రెండు రోజుల క్రితం వేసిన వరి నాట్ల పొలాలు కూడా పూర్తిగా వరద నీటితో నిండిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోరుగా కురుస్తున్న వర్షాలు, వరద నీటితో పంటలు నష్టపోయిన పొలాలను అధికారులు సందర్శించి విచారణ జరిపి తగిన నష్టపరిహారం చెల్లించాలని రైతులు, రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**తిరుమలాయపాలెం,ఆగస్టు 13(ప్రభాత వార్త)**

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవిత్రంగా భావించే సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాలు పండుగ అని ఏలువారిగూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్, దేవరం దేవేందర్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని ఏలువారిగూడెం గ్రామంలో దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో తొలిత బొడ్రాయికి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో అంతా మహిళలు పెద్దలు చిన్నారులు పెద్ద ఎత్తున మేళ్ల తాళాలు మంగళ వాయిద్యాలు తో పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకున్నారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవిత్రంగా భావించే బోనాల పండుగను ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో మొదలవుతుందని, మండల ప్రజలతోపాటు ఏలువారిగూడెం గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు.

## పాలేరు ప్రవాహం పరిశీలించిన అధికారులు

### ప్రస్తుతానికి నిలకడగా ప్రవాహం

### ప్రజలంతా అధికారులకు సహకరించాలి

### చేపలవేటకోసం వరదల్లో చిక్కుకోవద్దు

### ఇరిగేషన్ ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు

**కూసుమంచి, ఆగస్టు 13 (ప్రభాతవార్త) :**



పాలేరు జలాశయానికి వరద ప్రవాహం మాదిరిగా కొనసాగుతుందని, ప్రస్తుతం విపత్కర పరిస్థితులు ఏమీ లేవని నీటిపారుదలశాఖ ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఈఈ, డీఈ రత్నకుమారి, ఏఈ శేఖర్, వ్యవసాయశాఖ నుంచి ఏడీఏ, ఏవో వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మంగళంపూడి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా, మోతేమండలం, నర్సింహాపురం ఏరియానుంచి వచ్చే వరద చెరువులో కలిస్తే కాస్త ప్రవాహం పెరగవచ్చుకానీ, మన జిల్లాలోని పరిసర ప్రాంతాలనుంచి వరద ప్రవాహం సన్నగిల్లిందని తెలిపారు. రానున్న 24గంటల్లో వర్షంపడితే మాత్రం ప్రవాహం పెరగొచ్చు. అధికారులంతా అప్రమత్తంగానే ఉన్నాం. రిజర్వాయర్ కు ఎంతప్రవాహం వస్తుందో...అదే మొత్తంలో బయటికి వెళుతుంది. కావున ఆందోళనేమీ అవసరంలేదు. ప్రభుత్వం సూచిస్తున్న మేరకు అందరినీ అప్రమత్తం చేస్తున్నాం. ఎక్కడ ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నాం. అయినా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. అధికారులకు సహకరించాలి. ఈ సందర్శనలో ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, డీఈ రత్నకుమారి, ఏఈ శేఖర్, ఏడీఏ, ఏవో, లస్కర్ లు, తదితరులు ఉన్నారు.

## సుబ్లేడు గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

### గ్రామదేవతకు మాజీ ఉప సర్పంచ్ బత్తుల.వెంకటనారాయణ ఘనంగా పూజలు

**తిరుమలాయపాలెం,ఆగస్టు 13(ప్రభాత వార్త)**

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవిత్రంగా భావించే సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాలు పండుగ అని సుబ్లేడు మాజీ ఉపసర్పంచ్ బత్తుల. వెంకట నారాయణ అన్నారు.మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో వెంకట నారాయణ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో తొలిత బొడ్రాయికి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో అంతా మహిళలు పెద్దలు చిన్నారులు పెద్ద ఎత్తున మేళ్ల తాళాలు మంగళ వాయిద్యాలు తో పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకున్నారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవిత్రంగా భావించే బోనాల పండుగను ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో మొదలవుతుందని, మండల ప్రజలతోపాటు సుబ్లేడు గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు.






## ఆటో,ద్విచక్రవాహనం ఢీ

### ఆటో డ్రైవర్,ద్విచక్రవాహనం నడిపే వ్యక్తి ఇద్దరు మృతి

**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త :**




ఆటో,ద్విచక్రవాహనం ఢీ కొన్న సంఘటనలో ఆటో డ్రైవర్,ద్విచక్రవాహన దారుడు ఇద్దరు మృతి చెందిన సంఘటన ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణం,దానవాయిగూడెం కాలనీకి చెందిన పల్లపు నరేష్ (28) ఆటో నడుపుతుజీవనం సాగిస్తున్నాడు.రోజు మాదిరిగానే మంగళవారం రోజు కిరాయికి వెళ్లాడు.తెల్లవారుజామున దానవాయిగూడెం నుండి నాయుడుపేట వైపుకు కిరాయికి వెళుతుండగా మార్గమధ్యలో కరుణగిరి సమీపంలోని మున్నేరు బ్రిడ్జి వద్దకు చేరుకున్నాడు.అదే సమయంలో ఖమ్మం పట్టణంలోని బొక్కలగడ్డకు చెందిన రామ్ చరణ్ సాయి (22) తన ద్విచక్రవాహనంపై వరంగల్ వైపు నుండిఖమ్మం వస్తుండగా బ్రిడ్జి వద్ద నరేష్ ఆటోను బలంగా ఢీ కొట్టాడు.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ నరేష్,ద్విచక్రవాహన దారుడు రామ్ చరణ్ ఇద్దరు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు.అయితే ద్విచక్రవాహనంపై ప్రయానిస్తున్న మరో ఇద్దరు రాంబాబు,వీరబాబులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికిచేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు.మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కామేపల్లి పంచాయతీ కార్యదర్శి ఎండి ఫజల్

**కామేపల్లి,ఆగస్టు 13 ప్రభాతవార్త :**



ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరో గ్యంగా ఉండి ఆనందంగా జీవించాలని కామేపల్లి పంచాయతీ కార్యదర్శి ఎండి పజల్ కోరారు. బుధవారం కామేపల్లి పంచాయతీ పరిధిలోని హరిజనవాడ అంగన్వాడి కేంద్రం,గోపాలపురం కాలనీలో రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్త, చెదారం,పిచ్చి మొక్కలను పంచాయతీ సిబ్బం దిచే తొలగించి శుభ్రపరిచారు. సైడ్ డ్రైన్ లలో పేరుకుపోయిన పూడికను తొలగించారు.ఈ సందర్భంగా కార్యదర్శి ఫజల్ మాట్లాడుతూ భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని అన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అజ్మీర భక్తియా,కన్నెబో యిన హనుమంతరావు తదితరులు పాల్గొన్నా రు.

## రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తోటకూరి శివయ్య

**కామేపల్లి,ఆగస్టు 13 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట కూరి శివయ్య,మండల కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలోని వారి నివాస గృహంలో గోపాల్ రెడ్డి ని కలవడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ కార్యక లాపాలు,ప్రభుత్వ పథకాల అమలు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు,ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలను వారు సమీక్షి ంచ దం జరిగింది.

# విద్యకు కాంగ్రెస్ సర్కారు పెద్దపీట

**-సబ్జెక్టు అధ్యాపకులను నియమించేందుకు తగు కృషి చేస్తా**
**-గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి**

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో గిరిజన గురుకుల బాలికల (సిఒఈ) కళాశాలను బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి సందర్శించారు. తొలుత భోజనశాలకు వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి అల్పాహారం తీసుకొని విద్యార్థులతో మాట్లాడారు. వంటశాలను, స్టాక్ రూములను పరిశీలించి వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సిఓఈ విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భోజనంలో, విద్యాపరంగా వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్‌తో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, గతంలో కంటే మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో విద్యా సంవత్సరం



ప్రారంభం తర్వాత చాలా ఆలస్యంగా పుస్తకాలు, దుస్తులు వచ్చేవని ఇప్పుడు పాఠశాల మొదటి రోజే అవన్నీ విద్యార్థులకు అందించడం చాలా సంతోషకరమన్నారు. గతంలో మెస్ చార్జీలకంటే సుమారు నలభై శాతం అదనంగా చెల్లించడం వలన పిల్లలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించేందుకు వీలు ఉంటుందని అందుకు కళాశాల ప్రిన్సిపల్, వార్డెన్ లు పూర్తిస్థాయిలో పిల్లలకు భోజనం అందించేందుకు తగు చొరవ తీసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున పిల్లల హాస్టల్ కిటికీలకు తప్పనిసరిగా మెస్ లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అవగాహనతో పనిచేయాలని, మందులన్నీ సక్రమంగా అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మరెన్నో శిఖరాలు అధిరోహించి, చదువుకున్న కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థానాలలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థినిలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని వీటిలో కొంతమంది లెక్చరర్లు లేకపోవడం వలన సబ్జెక్టులు కోల్పోతున్నామని చెప్పారని దానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సబ్జెక్టు అధ్యాపకులను నియమించేందుకు తగు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డివిజనల్ మేనేజర్ సమ్మయ్య, భద్రాచలం డిపో మేనేజర్ జయరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం నరేష్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, కాటిబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.




## భద్రాద్రి రామయ్యకు బంగారు ఆభరణాలు బహూకరణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారం హైద్రాబాద్ మూసపేటకు చెం దిన డా. ఏ. ఏ. కామేశ్వరరావు, అవసరాల విజయలక్ష్మి దంపతులు సుమారు రూ.6లక్షల విలువ గల బంగారు ఆభరణాలను బహూకరించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు దర్శన ఏర్పాట్లు గావించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం గావించి శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

# విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండే వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండే వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం బూర్గంపాడు మండలం లోని తెలంగాణ గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల మరియు వసతి గృహమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వస్తే గృహంలో గదులు తనిఖీ చేసి, గదుల పరిశుభ్రత, గాలి ప్రసరణ,





త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు వంటి మౌలిక వసతులు పరిశీలించారు. అనంతరం వంటగది, భోజనశాల, మరుగుదొడ్ల పరిశీలించి వాటి పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిలతో మమేకమై మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? వంటి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. భోజనశాలలో విద్యార్థులకు వడ్డించటానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన సరఫరా విధానం, పరిశుభ్రత ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. భోజనం సరఫరాలో లోపాలు లేకుండా చూడాలని, పోషక విలువలతో కూడిన ఆహారమే అందించాలని వంట సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. విద్యార్థినిలకు నాణ్యమైన విద్యతోపాటు సరైన సదుపాయాలు శుభ్రమైన వసతి, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం ద్వారా మాత్రమే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని అన్నారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో మునగ, కరివేపాకు, నిమ్మ గడ్డి వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటించి, వాటిని విద్యార్థినిలు స్వయంగా సంరక్షించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య నిత్యాన్నదానానికి భారీగా విరాళాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బుధవారం ఖమ్మం పట్టణంలోని ఖానాపురం హవేలీ ఏరియాకు చెందిన కొండపల్లి వెంకటేశ్వరరావు, రాధా దంపతులు రూ.1,00,100లు, అదేవిధంగా ఖమ్మంకు చెందిన శ్రీరంగం వకుళభాష్యం రూ.1లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



బూర్గంపాడు మండల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన బూర్గ ంపాడు మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, కృష్ణసాగం, ముసలమడుగు గ్రామ పంచాయతీలలో రూ. 22.5 లక్షల విలువగల సీసీ (కాంక్రీట్) రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతామని ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. రోడ్ల నిర్మాణం వలన గ్రామస్తులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేశ స్వతంత్రోద్యమ స్ఫూర్తితో - విద్యార్థులు ముందుకు సాగాలి

**-భద్రాచలం సిఐ నాగరాజు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** పూర్వీకుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని, నూతన భారత నిర్మాణం వైపు విద్యార్థి సమాజం దూసుకుపోవాలని, స్వాతంత్ర్య సమరయోధుల ఆత్మబలం నేటి విద్యార్థి లోకానికి దిశానిర్దేశం కావాలని భద్రాచలం సిఐ నాగరాజు అన్నారు. స్థానిక భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, ఐద్వా డివైఎఫ్ఐ, ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... చదువుతో పాటు బాధ్యతతో ఉండాలి అని , పుస్తకాలతో మాత్రమే కాక, సామాజిక చైతన్యంతో కూడిన విద్యార్థి ఈ సమాజంకు అవసరం అని అన్నారు.ఐద్వా జిల్లా అధ్యక్షులు డి.సీతాలక్ష్మి మాట్లాడుతూ సాంకేతికత దేశాభివృద్ధి వైపు సాగుతున్న సమాజంలో విజ్ఞానం, ఆవిష్కరణ, విలువలతో దేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలపాలని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ, పట్టణ కార్యదర్శి సతీష్ అధ్యక్షతన వహించగా, భద్రాచలం ఎస్ఐలు సతీష్ శ్యామ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ , ఐద్వా జిల్లా నాయకురాలు ఎన్ లీలావతి, వై.పూర్ణిమ దేవి, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు బందారు శరత్ బాబు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఆది తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**-సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి.వెంకటేశ్వరరావు**

**చర్ల, ప్రభాతవార్త :**



సిపిఐ కార్యాలయంలో నుప పోతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 4వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 19వ నుండి 22వ తారీఖు వరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నిర్వహిస్తున్న 100సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సీపీఐ 4వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమ సమాజ స్థాపన లక్ష్యంగా ప్రజా అభివృద్ధి ధ్యేయంగా సిపిఐ పోరాటాలు నిర్వహిస్తున్నదని, దున్నే వాడికి భూమి కావాలని ఆవిర్భవించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నారు. దేశంలో సిపిఐ వందేళ్ళ ప్రస్థానం తో ముందుకు సాగుతుందని కార్మికులు కర్షకులు అణగారిన వర్గాల ప్రజలతో మరింత మమేకం అవ్వడానికి ఈ నాలుగో మహాసభలు దోహద పడతాయని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో స్నేహ ధర్మాన్ని పాటిస్తూనే అవసరమైన కార్మికుల కర్షకుల శ్రామికుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల సహాయ కార్యదర్శి చల్లా లక్ష్మీనారాయణ, కోటి ముత్యాలరావు, కార్యవర్గ సభ్యులు ఉప్పులూరి నాగరాజు, కోడి రెక్కల రాజారావు, ఆంధ్రు వామన రావు, తోట శ్రీనివాసరావు, పాలంచ రామారావు, పాలెం సత్యనారాయణ, నుప తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లగూడెం గ్రామంలో వైద్య శిబిరం

**చర్ల, ప్రభాతవార్త :** చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న రాళ్లగూడెం గ్రామంలో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ యందు సాధారణ వ్యాధులకు మందులు అందజేశారు. అనంతరం గృహ సందర్శనలు చేసి డ్రై డే కార్యక్రమాలు చేపట్టారు. అలాగే వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్ల నిల్వలేకుండా చూసుకోవాలని, దోమ తెరలను వినియోగించుకోవాలని, ఎల్లప్పుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని, నిల్వ ఉన్న నీళ్లలో టెమోపాస్ ద్రావణాన్ని చల్లాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ బాబురావు, హెచ్ఈఓ పార్వతి, ఎమ్ఎల్హెచ్‌పి, ఆశా కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు కోసం ఏర్పాట్లు

**- పరిశీలించిన జీఎం పర్సనల్ కిరణ్‌కుమార్**




కొత్తగూడెం, ఆగస్టు 13 – ప్రభాతవార్త: సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధిలో అత్యంత వైభవంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆగస్టు 15వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. జీఎం పర్సనల్ కిరణ్‌కుమార్ ఈ వేడుకల ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. /ఈఎం సివిల్ డి.వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వేడుకలకు వచ్చే ముఖ్య అతిథులకు, సింగరేణీయులకు, పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కేసా నారాయణరావు, శివకేశవరావు, ముకుంద సత్యనారాయణ, డీజీఎం సూర్యనారాయణ, డీవైఎస్ఈ క్రాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హెడ్డాఫీస్‌లో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



కొత్తగూడెం, ఆగస్టు 13 – ప్రభాతవార్త: సింగరేణి ప్రధాన కార్యాలయంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జీఎం పర్సనల్ కిరణ్‌కుమార్ అధ్యక్షతన హెడ్డాఫీస్‌లోని జీఎంలు, అధికారులు, ఉద్యోగులతో మాదకద్రవ్య వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. భారత సామాజిక న్యాయ, సాధికార శాఖ, ఇంధన శాఖ జాయింట్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాలతో మాదకద్రవ్య వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి సామూహిక అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈవైపీఎం శివకుమార్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్‌తో పాటు ఏజీఎం మురళీధర్‌రావు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నుంచి రాము, ప్రాతినిధ్య సంఘం నుంచి పీతాంబర్‌రావు, కేశవరావు, ఎస్‌వోటు డైరెక్టర్ ఆపరేషన్స్ రవీందర్, ఏజీఎం రాజేంద్రప్రసాద్, డీజీఎంలు అజయ్‌కుమార్, కేసా నారాయణరావు, శివకేశవరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



రుద్రంపూర్, ఆగస్టు 13 – ప్రభాతవార్త: ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్ 73వ పుట్టినరోజు వేడుకలను ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏరియాలోని సత్తుపల్లి జేవీఆర్‌వోసీ, కిస్టారం ఓసీ, మైన్‌లు, ఓసీలు, డిపార్ట్‌మెంట్‌లలో కేక్‌లు కట్ చేయడం జరిగింది. మొక్కలు నాటారు. ఆలయంలో అర్చన చేయించారు. హెడ్డాఫీస్ ఎదురుగా ఉన్న జ్యోతి వృద్ధాశ్రమం, అనాథ శరణాలయంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజు, పీతాంబర్‌రావు, చిన్ని, గౌస్, గుడివాడ సీతారామరాజు, జీడుల రాజేశ్వర్‌రావు, గోపు కుమార్‌స్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, కొమరయ్య, జానీపాషా, జల్లికిరణ్, సురేందర్, రాజశేఖర్, ఘన్ శ్యాం, భరత్, భాను కమల్, కొప్పుల కుమార్, మోహన్, రహీం, ప్రసాద్, వేణుగోపాల్, సబీర్, రవీందర్ పాల్గొన్నారు.

# సిజేరియన్ విభాగం ఆడిట్‌పై సమావేశం...



కొత్తగూడెం, ఆగస్టు 13 – ప్రభాతవార్త: ఐడీవోసీ మీటింగ్ హాల్‌లో సిజేరియన్ విభాగం బుధవారం డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో ఆడిట్‌పై సమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ పాల్గొన్నారు, జిల్లా అంతటా సిజేరియన్ విభాగం (సి సెక్షన్) పద్ధతులను సమగ్రంగా సమీక్షించారు.పెరుగుతున్న సిసెక్షన్ రేట్ల గురించి చర్చించారు, ప్రభుత్వ ఆసుపత్రులలో సి సెక్షన్ రేటు 47శాతం వద్ద ఉండగా, ప్రైవేట్ ఆసుపత్రులలో ఇది 77 శాతం వరకు ఉందని అన్నారు. అన్ని ఆరోగ్య సంరక్షణ సంస్థలలో సి సెక్షన్ రేటును 40 శాతం కంటే తక్కువకు తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు, ఈ లక్ష్యం కోసం ఆరోగ్య సంరక్షణ నిపుణులు సహకారంతో పనిచేయాలని కోరారు. వైద్యపరంగా అవసరమైనప్పుడు మాత్రమే సిసెక్షన్లు నిర్వహించబడుతున్నాయని నిర్ధారించుకోవడానికి ప్రతి కేసును పర్యవేక్షించడం, ఆడిట్ చేయడం ప్రాముఖ్యతను డీఎంహెచ్‌వో పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల నుండి గైనకాలజిస్టులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి...

**- కలెక్టరేట్ ఎదుట బతకమ్మ ఆడుతూ నిరసన తెలిపిన అంగన్వాడీలు**

**- మస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం: ఏఐటీయూసీ నేతలు**





కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 13 – ప్రభాతవార్త: సఅంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి అనుబంధ అంగన్వాడి హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ అంగన్వాడీలు బతుకమ్మలు ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటిసి జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ... న్యాయమైన అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కలెక్ట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అంగన్వాడి సెంటర్లలో అరకొర వసతులతో అంగన్వాడీలు ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వాడిలపై అదనపు పని భారాన్ని మోపుద్దని వేతనాలను పెంచాలని సక్రమంగా వేతనాలు అందించాలని అంగన్వాడిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేల తో అంగన్వాడి కార్యకర్తలపై అదనమోపు అదనపు బారదం మోపడం దారుణం అన్నారు. పెండింగ్ బిల్లును ఇంటి హద్దులను గ్యాస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏటిసి నాయకులు కంచర్ల జమలయ్య, ముత్యాల విశ్వనాథం గోనెమని, అంగన్వాడి లు, ఆయాలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# అధికారులు మాత్తు వీడి పారిశుద్ధ్యం, ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 13 – ప్రభాతవార్త:



కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రాంతాల్లో అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించాలని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ సుజాతను కలిసి వినతి పత్రం ఇచ్చారు. శానిటేషన్ అధికారులు నిద్రమత్తు విడాలని చెప్పారు. కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఆవులు సంచరిస్తూ.. రోడ్లపై బైఠాయిస్తూ.. వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ లోపం కారణంగా దుర్గంధం వెదజల్లుతున్నాయని, పారిశుద్ధ్య అధికారుల పట్టింపు లేదని చెప్పారు. సీజనల్ వ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడేందుకు పొగను మరియు దోమల మందు పిచికారి చేయాలన్నారు. గతంలో నిధులు మంజూరై ప్రారంభమైన పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఇంజనీరింగ్ విభాగ అధికారులు పెండింగ్ పనుల పై దృష్టి పెట్టాలని, పెండింగ్ పనులను ఆయా కాంట్రాక్టర్లు పూర్తి చేయాలన్నారు. డివైడర్ మధ్యలో పెరిగిన కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని, శానిటేషన్ కార్మికులకు వెంటనే రైన్ కోట్లు అందించాలి, సంటేషన్ కార్మికులకు అందవలసిన సబ్బులు నూనెలను వెంటనే అందించాలి. కోతులు, కుక్కల వెంటనే పట్టించి వాటి బెడద నుంచి నగర ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# సీఈఐఆర్ పోర్టల్‌లో తొమ్మిది మొబైల్ ఫోన్లు అందజేత

**- వన్‌టౌన్ సీఐ కరుణాకర్**

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 13 – ప్రభాతవార్త:



సీఈఐఆర్ పోర్టల్‌లో ద్వారా తొమ్మిది మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్ బుధవారం పోలీస్ స్టేషన్ లో అందజేశారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో పోగొట్టుకున్న బాధితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగిందన్నారు. గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న తొమ్మిది మంది బాధితులకు అందించమన్నారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే దినిళి పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్‌ను ట్రేస్ చేయగలమని అన్నారు.

# మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించిన ఉపాధ్యాయ బృందం

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 13(ప్రభాతవార్త):**

సమాజంలో మాదకద్రవ్యాల ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల్లో ప్రిన్సిపాల్ ఎస్కే బురాన్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందంతో విద్యార్థులకు ప్రత్యేక సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ప్రమాదకర మాదకద్రవ్యాల రకాలను తెలియజేశారు. డ్రగ్స్ వల్ల కలిగే మానసిక ఒత్తిడి, భయాందోళనలు, ఆరోగ్య సమస్యలు, సామాజిక ఇబ్బందులు, నేరాల ప్రేరణలు, బాంధవ్యాలు, చిన్నాభిన్నమయ్యే కుటుంబ ఆర్థిక స్థితిగతులు,



భవిష్యత్తుపై పడే దుష్ప్రభావాలు, అంశాలను వివరించి. మదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం తీసుకుంటున్న కఠినమైన చట్టాలు గురించి అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో మాదకతవ్యాలు నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.

# త్రివేణిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 13 – ప్రభాతవార్త:**





స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను బుధవారం కోలాహలంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులతో పాఠశాల ప్రాంగణం మొత్తం కోలాహలంగా మారింది. ఉట్టికొట్టే ప్రక్రియ, సంప్రదాయబద్ధమైన నృత్యాలు ఉత్సాహంగా ఉల్లాసభరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో త్రివేణి డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఈవో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సత్యమూర్తి, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

# 19న ములకలపల్లిలో జరిగే పంచాయతీ కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి**

**ములకలపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :**



19న ములకలపల్లి రాయల్ ఫంక్షన్ హాల్లో జరిగే గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు చిక్కుల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల వ్యాప్తంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా పరిపాలన కొనసాగిస్తుందని, నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందిందని ఆరోపించారు. కార్మికులకు మరణ శాసనం లా ఉన్న జీవో నెంబర్ 51ని, మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని, కార్మికులందరికీ ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పని భారం తగ్గించి ప్రమాద భీమా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం వెంటనే కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 12 గంటల పని విధానాన్ని వెంటనే ఉపసర్వించుకొని 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించే గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాడే భుజంగరావు, పూనెం వీరభద్రం, వగ్గేల దారయ్య, కుంజా శ్రీను, సవలం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న బీజేపీ ప్రభుత్వం

**ములకలపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేటర్ శక్తులకు కట్టబెట్టడాన్ని దేశ ప్రజలు అందరు ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి నగరికంటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ములకలపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన అనంతరం మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ సంపదను కారు చౌకగా గుర్తు పెట్టుబడి దారులకు కట్టబెడుతున్నదని, దానికోసం చట్టసభల్లో సైతం కార్పొరేట్ అనుకూల నిర్ణయాలు చేస్తూ అనునిత్యం వారిసేవలో తరిస్తున్నదని, ఇది దేశ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టన్నారు. దేశ ప్రజలందరూ దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, మధు, రవికుమార్, మడకం ఉంగయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నశా ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన సదస్సు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 13 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు షీ టీమ్, ఏహెచ్‌టీయూ ఆధ్వర్యంలో నశా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రతిభ వొకేషనల్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీమ్, ఏహెచ్‌టీయూ సీఐ రాము హాజరై మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికారక ప్రభావాలను వివరించారు. మాదకద్రవ్యాలను వినియోగించినా, కొనుగోలు చేసినా, అమ్మినా, రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాదకద్రవ్య రహిత దేశం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారితో



ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, షీ టీమ్ ఎస్ఐ రమాదేవి, ఏఎస్ఐ నాగయ్య, పీసీ మల్లికాంబ, సిబ్బంది హాజరయ్యారు.




# విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు కొనసాగిద్దాం

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**

**ములకలపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :**



ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ హాజరయి శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్బుద్దీన్ బాసు, ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు 12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందని, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస చేర నుంచి మాతృభూమి విముక్తికై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యము మా జన్మ హక్కని మా అంతం చూసిన...స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, భరతమాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరి..పోరాటాలే ప్రాణంగా... విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 89 వసంతాలు పూర్తిచేసుకుని 90వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ గా పోరాడుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్, అభిలాష్, వంశీ, కళ్యాణ్, చంద్రలేక, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలు కావొద్దు

**- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ**

**ములకలపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :**



యువత గంజాయి, గుట్కా, సారాయి వంటి మాదకద్రవ్యాల మత్తుకు బానిసలు కావొద్దని ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్.అజహర్ అలీ అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞను ఇక్కడ నిర్వహించారు. విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం ఇచ్చిన ప్లకార్డులను చేతబూని ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ..అధ్యాపకులు రాజేశ్వరి, స్టూడెంట్ కౌన్సిలర్ పి.రామకృష్ణ, సుధాకర్, రాణి, సుచరిత, చంద్రమౌళి, గ్రంథపాలకులు జీవీవీ.వాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సిఐ మురళి హెచ్చరిక**

ముదిగొండ ప్రభాతవార్త:

రాబోయే మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలని సిఐ మురళి సూచించారు. పొంగిపొర్లుతున్న వాగులు, వరద ప్రవాహాలను దాటరాదు, సెల్ఫీలు లేదా రీల్స్ కోసం ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లరాదులని. విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరం ఉన్నప్పుడే బయటకు రావాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.







## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వరద నీటితో ఉధృతంగా పారుతున్న వాగులు**

**- లోతట్టు ప్రాంతాలు వాగుల వద్ద అధికారుల పర్యవేక్షణ**

మధిర ఆగస్టు 13 ప్రభాతవార్త:



తుఫాను వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో గడిచిన రెండు రోజులుగా కురుస్తున్న మోస్తారు నుండి భారీ వర్షాలకు మధిర నియోజకవర్గ పరిధిలో వాగులు జలకలతో పారుతున్నాయి. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు సరిహద్దుగా ఉన్న ఆంధ్ర రాష్ట్రం నుండి వస్తున్న వరద నీరుతో లోతట్టు ప్రాంతాలతో పాటు మాటూరు వంగవీడు వద్ద ఉన్న పాలవారు పొంగి ప్రవహిస్తుంది. మధిరలో అత్యధికంగా 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో మధిర పట్టణంలో ఉన్న హనుమాన్ కాలనీ ఎంప్లాయిస్ కాలనీ ముస్లిం కాలనీ లతోపాటు మండల పరిధిలోని రాయపట్నం వంగవీడు సిరిపురం రొంపి మల్ల ఇల్లందులపాడు చిలుకూరు తదితర గ్రామాల్లో అధికారులు ముందస్తు జాగ్రత్తలతో ప్రజలను ప్రభుత్వం చేశారు. మరో నాలుగు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండే నేపథ్యంలో మండల పరిధిలోని అన్ని చెరువులు వాగులు పూర్తి సామర్థ్యంతో నిండి ప్రవహించే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో గత వర్షాకాలం లో కురిసిన వర్షాలతో గ్రామాల మధ్య వరద నీరు ప్రవహించి రహదారులు నీట మునిగిన పరిస్థితులను పరిగణలోకి తీసుకున్న అధికార యంత్రాంగం ఆయా ప్రాంతాలలో సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తుంది. మధిర ఖమ్మం ప్రధాన రహదారిపై



కిష్టాపురం శివారు వంగవీడు గ్రామ సరిహద్దులో ఉన్న పాలవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సీఐడీ మధు నేతృత్వంలో రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు. గత వర్షాకాలంలో ఈ వాగు ఉధృతంగా ప్రవహించి వంగవీడు గ్రామాన్ని ముంచెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వంగవీడు గ్రామంలో స్థానిక నాయకత్వం అధికారుల హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేసింది. మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, రూరల్ సీఐ డీ. మధు, ఎస్సై లక్ష్మీ భార్గవి తో పాటు ఇరిగేషన్ పంచాయతీరాజ్ శాఖ అధికార యంత్రాంగం మండల పరిధిలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. మధిర పట్టణంలో మధిర చెరువుకు వరద నీటి తో లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ పట్టణ సీఐ దోమల రమేష్ ఎస్సైలు కిషోర్ కుమార్ చంద్రశేఖర రావు మున్సిపల్ రెవిన్యూ పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. స్థానికంగా ముందస్తు చర్యల్లో భాగంగా తాత్కాలిక పునరావాస కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. పట్టణంలో కుర్నున్న వర్షాలతో డ్రైనేజీ కాలువలు పూడిపోయి వరద నీరు రహదారులపై ప్రవహిస్తుండడంతో అప్రమత్తమైన కమిషనర్ సిబ్బందితో తక్షణ చర్యలను చేపట్టారు. ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రధాన నదులు మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తుండగా, ఎర్రుపాలెం మండల పరిధిలోని కట్టలేరు నది, మధిర మండలంలో ప్రవహిస్తున్న వైరా నది లో ప్రవాహ ఉధృతి సాధారణంగా ఉండడం గమనించాల్సిన అంశం. ఇప్పటికే నియోజకవర్గంలో ఇటువంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ నేతృత్వంలో రెవెన్యూ పోలీస్ అధికారులు ఇబ్బంది పరిస్థితులను పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## విద్యార్థులు మరకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఎస్సై జి.హరిత



ముదిగొండ ప్రభాతవార్త: యువత దేశానికి ఆదర్శంగా నిలవాలని ముదిగొండ ఎస్సై జి. హరిత అన్నారు. స్థానిక ముదిగొండ పోలీస్ స్టేషన్ సిఐ వడ్డేపల్లి మురళీ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాలు గంజాయి, మత్తు పదార్దాలు, మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్ పై ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై జి. హరిత ఈ అవగాహన సదస్సులో మాట్లాడుతూ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్దాలు, మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్ నిర్మూలన కొరకు ప్రజలు అందరూ సహకరించాలని అన్నారు. సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి భారి నుంచి కాపాడవచ్చన్నారు. ఎవరైన గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె కొరారు. సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. సైబర్ క్రైమ్ పై మాట్లాడుతూ దేశంలో సాంకేతిక రంగంలో ఉద్యోగం వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు వ్యాపారులు టెక్నాలజీని వినియోగిస్తున్నారు. దీన్ని ఆసరగా చేసుకుని సైబర్ నేరగాళ్లు పలు రకాల ఆర్థిక లావాదేవీలపై కన్నేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వాటిని తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1930, 1098 డయల్ 100, 112 లకు సైబర్ నేరాల బాధితులు పిర్యాదు చేయండి. బాధితులు ఏలాంటి భయాందోళన లేకుండా నేరుగా పిర్యాదు చేస్తే సత్వరమే న్యాయం చేస్తామన్నారు. ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో వినియోగదారులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలి

**- కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:

ఈ నెల 13 నుంచి 16 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ కోరారు. ఎప్పటికప్పుడు లోడ్ మానిటరింగ్ చేస్తున్నామని, మెన్, మెటీరియల్ సిద్ధంగా ఉంచుకున్నామని తెలిపారు. మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ వాహనాలను సిద్ధంగా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఉద్యోగులకు షిఫ్ట్ విధానంలో 24 గంటల విధులు కేటాయించామని పేర్కొన్నారు. ఎటువంటి విద్యుత్ అంతరాయం ఏర్పడిన పునరుద్ధరణ టీంలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కంట్రోల్ రూములు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.

రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని వివరించారు.

- తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి టీజీఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నంబర్

| కంట్రోల్ రూము | ఫోన్ నంబర్ |
|---|---|
| సర్కిల్ కార్యాలయము, కొత్తగూడెం | 8712485821 |
| డివిజన్ కార్యాలయము, కొత్తగూడెం | 8712485852 |
| డివిజన్ కార్యాలయము, పాల్వంచ | 8712485950 |
| డివిజన్ కార్యాలయము, భద్రాచలం | 8712486025 |

1912 ద్వారా తెలియచేయగలరు.

- ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవసాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను.

- రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకొకూడదని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు.

- రైతులు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. వినియోగదారులు ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే టీజీఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా తెలియచేయగలరని పేర్కొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- బోనకల్ ఎస్సై పొదిలా వెంకన్న**




బోనకల్, ప్రభాతవార్త :

వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, రాబోయే రెండు మూడు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో బోనకల్ మండలం స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న మండల ప్రజలకు, లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలకు పలు జాగ్రత్త సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా బోనకల్ ఎస్సై వెంకన్న మాట్లాడుతూ భారీ వర్షాల పరిస్థితుల్లో ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరం. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. వర్షం పడుతున్న సమయంలో కరెంటు స్తంభాలకు, ట్రాన్స్ఫార్మర్లులకు, దూరంగా ఉండాలని, తడిచిన స్విచ్ బోర్డులను, విద్యుత్ పరికరాలను ముట్టుకొని వినియోగించద్దని, మురికి నీరు పై చేరే దోమల వల్ల అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లోనే పిల్లలు, వృద్ధులు బయటకు రావాలన్నారు. పోలీసులు వర్షాల సమయంలో ప్రమాదాలు నివారించేందుకు పొరులు సహకరించాలని, రహదారులపై నీరు చేరిన ప్రాంతాలను దాటకూడదని, రానున్న ఈ మూడు రోజుల భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్తలు వహించాలని, బోనకల్ ఎస్సై వెంకన్న మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జ్యువెలరీ షాప్ యజమానులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసుకోవాలి...

-తమ వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

- జిల్లా వ్యాప్తంగా ఉన్న జ్యువెలరీ వ్యాపారస్తులతో సమావేశం - పలు సూచనలు చేసిన

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు






**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 13 – ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉన్న జ్యువెలరీ షాప్ యజమానులతో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల జ్యువెలరీ షాపుల యజమానులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వారికి పలు సూచనలు చేశారు. బంగారు నగల దుకాణాల యజమానులు వారి దుకాణాలలో, పరిసర ప్రాంతాల్లో పకడ్బందీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన నిందితుల వద్ద నుండి ఆభరణాలను కొనుగోలు చేయకూడదని, ఎవరైనా దొంగసొత్తును కొనుగోలు చేస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వ్యాపారస్తులు దొంగతనాలు జరగకుండా అరికట్టడానికి పోలీసు వారు సూచనలను పాటిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బంగారు నగలు వ్యాపారస్తులు తమ దుకాణాల పరిసరాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. తమ తమ దుకాణాలలో పనిచేసే వ్యక్తుల గురించి, వారి ప్రవర్తన గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వారిని పనిలో పెట్టుకోవాలని సూచించారు. తమ దుకాణాల చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే వారి కదలికలపై కూడా సరైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలను తమ దుకాణాలలో ఉంచవలసి వచ్చినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తమ వ్యాపార సముదాయాల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో గస్తీని పెంచుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా, పోలీస్‌శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఆధారంగా నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేకూర్చడం జరిగిందని అన్నారు. దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న బంగారు నగల దుకాణాల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డిఎస్పి చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీసిఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామాలయ అభివృద్ధి పనులపై కలెక్టర్ ఆరా

-ఆర్కిటెక్ సూర్యనారాయణ డిజైన్ పరిశీలన

-చారిత్రక, పౌరాణిక కట్టడాలు కదపకుండా పనులు

-ఆగమశాస్త్రాన్ని తప్పకుండా అనుసరిస్తాం

-మరొకసారి ఆర్కిటెక్, అర్చకులతో సమావేశం నిర్వహించి నిర్ధారణకు వస్తాం

-అనంతరం ప్రభుత్వానికి నివేదిక అందిస్తాం

-ఇరు రాష్ట్రాల అధికారుల సమన్వయంతో రామయ్య భూములు రక్షించేలా చర్యలు

-మాఢ వీధుల విస్తరణకు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు

-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్





**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఆరా తీశారు. ఆర్కిటెక్ సూర్యనారాయణ, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, సబ్ కలెక్టర్ మ్రీణాల్‌శ్రేష్ఠ, దేవస్థాన వైదిక బృందంతో ఆయన చిత్రకూట మండపంలో సమావేశమయ్యారు. ఈ తరుణంలో ఆర్కిటెక్ సూర్యనారాయణ తన డిజైన్ ప్రొజెక్టర్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం దేవస్థానం చుట్టూ కలియ తిరిగి అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ బృందం కలెక్టర్‌కు అభివృద్ధిపై ఏ విధంగా నిర్వహిస్తామనేది తమ డిజైన్ మ్యాప్ ద్వారా సంబంధిత ప్రదేశం నుంచి క్లుప్తంగా వివరించారు. కాపా రామలక్ష్మణ పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేసి 150 కార్లు, 10 బస్సులు పట్టే విధంగా పార్కింగ్ స్థలం నిర్మించడం, రామాయణ డిజిటల్ థీం ఏర్పాటు చేసి రామాయణ సప్తఖండాలు ప్రదర్శించేలా చర్యలు చేపట్టడం, తూము నర్సింహాదాసు ఆడిటోరియం ఏర్పాటు చేసి అందులో సాంస్కృతిక కార్యక్రమాలు, కళ్యాణాలు నిర్వహింపజేయడం, వీఐపీ, వీవీఐపీ గెస్ట్‌హౌస్‌లు, రామదాసు కూడలి పేరుతో ఒక ప్లాజాను ఏర్పాటు చేసి దమ్మక్క, రామదాసు, తూము నర్సింహాదాసు, దశవతారం గార్డెన్‌లను ఏర్పాటు చేయడం, గోశాలను నిర్మించడం వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా బీహైండ్ భద్రాచలం అంచనాలతో రెడ్డిపాలెం వద్ద ట్రైబల్ మ్యూజియం, హోటల్స్, అదేవిధంగా ఆంధ్రలోని పురుషోత్తపట్నంలో రామవనం, నక్షత్రవనం, ఫ్లవర్ గార్డెన్, హెర్బల్ గార్డెన్, తులసీవనం వంటి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ రూపకల్పనలో ఆగమశాస్త్రాలను అనుసరించి అర్చకుల సలహా సూచనలతో మార్పులు చేర్పులు ఉంటాయని తెలిపారు. చారిత్రాక, పౌరాణిక నేపథ్యాలు కలిగిన కట్టడాలను కదపకుండా ఈ నిర్మాణ పనులు జరుగుతాయని వెల్లడించారు. నవంబర్ 2024న ఈ స్టక్చర్ ఏర్పాటు చేసినప్పటికి ప్రభుత్వం ఈ అంశం ప్రస్తావించడం మూలంగా అలాగే ఉండిపోయిందన్నారు. అనంతరం చిత్రకూటమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ మాట్లాడుతూ ... ఈ అభివృద్ధి పనులకు గాను ఆంధ్రలోని రామయ్య భూములను కాపాడేందుకు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి సమన్వయంతో రక్షిస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి మాఢ వీధుల అభివృద్ధి పనులకై నిధులు కేటాయించిందని, సానుకూలంగా స్పందించిన ప్రజలు మాఢవీధుల విస్తరణకు సహకరించారని, అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. మరలా ఆగమశాస్త్రాలనుగుణంగా అర్చకులతో, ఆర్కిటెక్ బృందంతో సమావేశం నిర్వహిస్తామని, ఒక నిర్ధారణకు వచ్చి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలియజేశారు.

# ములకలపల్లి ఎస్సైగా మధుప్రసాద్







**ములకలపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :**
ములకలపల్లి ఎస్సైగా సంద్రగొండ మధుప్రసాద్ బుధవారం నూతనంగా పదవీబాధ్యతలు స్వీకరించారు. అశ్వాపురం ఎస్సైగా పనిచేస్తున్న సంద్రగొండ మధుప్రసాద్ ములకలపల్లికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో పనిచేసిన కిన్నెర రాజశేఖర్ దుమ్ముగూడెం ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైను ములకలపల్లి బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సత్కరించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు, యూత్ అధ్యక్షులు తాటి ప్రవీణ్, ఆదివాసీ సేన రాష్ట్ర కన్వీనర్ ఊకే రవి, మాజీ సర్పంచ్ కుంజా రాంబాబు, మడివి రాము ఉన్నారు.

## క్షేత్ర పరిజ్ఞానం విద్యార్థులకు ఎంతో అవసరం

- వికాస్ స్కూల్ కరస్పాండెంట్ లావణ్య వికాస్
- విద్యార్థుల క్షేత్రస్థాయి పరిశీలన పోలీస్ స్టేషన్..
- ప్రభుత్వ కార్యాలయాల పరిశీలించిన విద్యార్థులు




ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 13, ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని సెంటర్ లో ఉన్న వికాస్ స్కూల్ విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాలు, కూరగాయల మార్కెట్, పోలీస్ స్టేషన్ పాలు ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా వారు మార్కెట్, పోలీస్ స్టేషన్, లైబ్రరీ, ఫైర్ స్టేషన్, బ్యాంక్, టాంక్ బండ్, పోస్ట్ ఆఫీస్ వంటి ప్రాంతాలను పరిశీలించారు.ఈ ఫీల్డ్ ట్రిప్ ద్వారా విద్యార్థులు పాఠాలను నిజ జీవితానికి అనుసంధానం చేసుకుంటారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల జ్ఞానాన్ని పెంచడమే కాకుండా పిల్లలలో పరిశీలన, ప్రశ్నించే అలవాటు, చూసి,విని నేర్చుకోవడం వలన విషయాలు ఎక్కువ కాలం గుర్తుంటాయి అని పాఠశాల కరస్పాండెంట్ వై . లావణ్య తెలిపారు. విద్యార్థులలో క్షేత్రస్థాయి పరిశీలన తో పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు తరగతిగదికే పరిమితం కాకుండా ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని ప్రత్యక్షంగా చూసి నేర్చుకునే అంశాలు జీవితకాలం గుర్తు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల సెక్రటరీని తొలగించాలి

- పాలస్తీనా సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు




**ఖమ్మం ప్రభాతవార్త:** మైనారిటీ గురుకుల సెక్రటరీ సైఫుల్లా ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఎ బి వి పి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ గురుకులాల సెక్రటరీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మత వ్యాప్తిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం నగరంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, నిషేధిత ఇస్లామిక్ సంస్థల అనుబంధ సంఘాలు,లెఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 7వ తారీఖున సేవ్ గాజా పేరిట నిర్వహించిన ర్యాలీలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, దేశ వ్యతిరేక నినాదాలు చేస్తూ,ఆజాదీ నినాదాలు చేశారని, అటువంటి నిర్వాహకులపై వెంటనే దేశద్రోహ కేసులు పెట్టి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. స్కూల్ పిల్లలను ఈ సున్నితమైన అంశాలకు సంబంధించిన ర్యాలీ భాగస్వాములను చేసి, పాలస్తీనా జెండాలు పట్టించి దేశ వ్యతిరేక నినాదాలు చేపించడం క్షమించరాని నేరమన్నారు.ఆపరేషన్ సిందూర్ విషయంలో దేశం యావత్తు భారత ప్రభుత్వంకు, సైన్యముకు మద్దతుగా ఉంటే ఈ సో కాల్డ్ సంఘాలు కనీసం మద్దతు ప్రకటించలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సంబంధిత స్కూల్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని, వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ అంశంపై జిల్లా కలెక్టర్ ని, డి ఈ ఓ, పోలీసు కమిషనర్ ని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వడ్డమూడి గీతాంజలి, చావా ప్రణీత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి సామల అఖిల్ రెడ్డి, అజయ్,భరత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రజలకు అండగా ఉంటాం

- కేటీఆర్ పిలుపుకు స్పందించిన మాజీ ఎంపీ నామ
- బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో

ముందుండాలని మాజీ ఎంపీ నామ పిలుపు



**ప్రభాతవార్త ఖమ్మం:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్పందించాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు త్రాగునీరు, పాలు, ఆహారం, దుస్తులు వంటి అవసరాలు తక్షణమే అందించాలన్నారు. ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు. అవసరమైనచోట ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అత్యవసర వైద్య సహాయం, మందులు అందించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ వంతు సహాయాన్ని అందిస్తూ, ప్రతి ఒక్కరికీ ధైర్యం కలిగించాలి అని నామ కోరారు.




## హెచ్ఐఈఈతో యస్.బి.ఐ.టి. అవగాహన ఒప్పందం



ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 13, ప్రభాతవార్త :

ప్రముఖ ఎలక్ట్రికల్ సంస్థ హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (హెచ్ఐఈఈ) తో ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ ఈ.సి.ఈ. విభాగాలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సాఫ్ట్వేర్ రంగానికి భిన్నంగా ఎల్లప్పుడూ స్థిరంగా నిలిచే విభాగం ఎలక్ట్రికల్ అని, ప్రైవేట్ ప్రభుత్వరంగా సంస్థలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని కృష్ణ అభిప్రాయపడ్డారు.హెచ్ఐఈఈ కంపెనీ నైపుణ్యాభివృద్ధిలో భాగంగా యస్.బి.ఐ.టి. ద్వితీయ, తృతీయ చివరి సంవత్సర ఈఈఈ ఈ.సి.ఈ. విద్యార్థులకు ప్రాక్టికల్ ఆధారిత సదస్సులు, పరిశ్రమల సందర్శన, ప్లేస్మెంట్స్, రియల్ టైమ్ ప్రాజెక్టు, ఎలక్ట్రికల్ ఎంఎస్ఎంఈ సంస్థలలో ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి తెలిపారు.ఎలక్ట్రికల్ విభాగంలోని విద్యార్థులను తీర్చిదిద్దటంలో దశాబ్దం పైగా అనుభవం కలిగిన హెచ్ఐఈఈ కంపెనీ తో తమ కళాశాల ఒప్పందం కుదుర్చుకోవడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ జి. రాజ్ కుమార్ తెలిపారు. తద్వారా తమ విద్యార్థులకు వారి కోర్ విభాగంలో మరిన్ని అవకాశాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఎన్.టి.పి.సి., బి.హెచ్.ఈ.ఎల్., ట్రాన్స్కో మరియు జెన్కో వంటి ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాలు పొందగలరని ఈఈఈ విభాగపు అధిపతి టి. చరణ్ సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కుదుర్చుకున్న ఒప్పందం 3 సంవత్సరాలపాటు అమలులో ఉంటుందని ఈ.సి.ఈ విభాగపు అధిపతి కె. అమిత్బందాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఐఈఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కె. మదన్మోహన్ కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మత్తుముక్త సమాజం కోసం ప్రియదర్శిని విద్యార్థినుల ప్రతిజ్ఞ

ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 13, ప్రభాతవార్త:

ఖమ్మం ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ విద్యార్థినులు నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞలో పాల్గొన్న విద్యార్థినులు. మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికరమైన ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండే సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని , యువతలో ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవరచుకోవడం, బాధ్యతాయుతమైన పౌరులుగా మారడం కోసం ఈ ప్రతిజ్ఞ తీసుకున్నారని కళాశాల అధినేత కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి గోపాల్ మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని , మాదకద్రవ్యాలు వంటి చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండటం ప్రతి విద్యార్థి కర్తవ్యంగా భావించాలని, నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ ద్వారా మనం ఆరోగ్యవంతమైన, సుసంస్కృత సమాజ నిర్మాణానికి ముందడుగు వేయాలని, మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని కూడా దెబ్బతీస్తాయని, మీరు అందరూ మీ జీవితంలో మంచి లక్ష్యాలను ఏర్పరుచుకుని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ, ఈ ప్రతిజ్ఞను కేవలం మాటలతో కాకుండా, ఆచరణలో కూడా అమలు చేయాలని, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండటం మాత్రమే కాకుండా, మీ స్నేహితులు, కుటుంబసభ్యులు, సమాజంలో ఉన్న వారందరికీ కూడా ఈ విషయం పై అవగాహన కల్పించాలని, విద్యార్థులు జ్ఞానం, క్రమశిక్షణ, మరియు సత్ప్రవర్తనలో ముందుండాలని , ఈ ప్రతిజ్ఞ మనకు కేవలం వ్యక్తిగత క్రమశిక్షణను కాదు, సమాజానికి సానుకూల మార్పును కూడా అందిస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఖనన సంస్కారాలకు స్థలం కరువు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 13 :**

అమెర్థ పంచాయతీ అమెర్థ కాలనీకి చెందిన ప్రజలు చనిపోతే వారి ఆచారం ప్రకారం ఖననం(బొంద) చేయటానికి 6 అడుగుల స్థలం కరువయ్యింది. స్థలం లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బాధితులు ప్రభాత వార్త తో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లో గతంలో శ్మశాన వాటిక నిర్మించారు కానీ ఆది దహన సంస్కారాలు చేయటానికి మాత్రమే ఉపయోగపడుతుందని, ఆది కూడా ఇప్పుడు నిరుపయోగం లో ఉందని, దహన సంస్కారాలు చేసే వారు గోదావరి ఒడ్డుకు వెళ్తున్నారని, గతంలో పాత అమెర్థ కి వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఖననం చేయటానికి బొందలగడ్డ ఉండేది కానీ అది సీతారామ ప్రాజెక్టు కింద పోయి అప్పటినుంచి అధికారులకు మొరపెట్టుకున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారన్నారు. మేము పలుమార్లు అధికారులకు విజ్ఞాపన చేయగా సంద్రల బోడు వెళ్లే దారిలో గుట్ట పక్కన



కొంత స్థలము చూపెట్టినారు అది గుట్ట కావటంతో అక్కడ మనుషులు తవ్వే రీతిలో ఆ స్థలం లేదు ఎవరైనా చనిపోయినప్పుడు గొయ్యి తీయాలంటే బతికున్నోళ్ల నరకం చూడవలసి వస్తుందని, కష్టపడి తవ్వినా గుట్ట జాలుతో నీళ్లు ఊరుతున్నాయని, మండల రెవెన్యూ అధికారులు వేరే చోట మా ఖనన సంస్కారాల నిమిత్తం స్థలం ఇవ్వాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.




## విద్యుత్ శాఖ పొలంబాట

**అశ్వాపురం ప్రభాతవార్త, ఆగస్టు 13 :**



మల్లెల మడుగు గ్రామ పంచాయితీ పరిధిలో విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మణుగూరు ఏడిఇ ఉమారావు రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులందరూ కెపాసిటర్ లు వాడితే లో ఓల్టేజి సమస్య ఉండదని, రైతుకు నష్టం వాటిల్లదని, ఆటోమేటిక్ స్టాటర్ లు తీసివేస్తే మంచిదని, మోటార్ల ఫ్యూజ్ ల వద్ద ఐరన్ బాక్స్ లు తీసివేసి ప్లాస్టిక్ బాక్సులు ఏర్పరచుకుంటే ప్రమాదాలకు గురి కాకుండా వుంటారని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే విద్యుత్ అధికారులకు తెలియచేస్తే వారు తక్షణమే స్పందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలు సలహాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మణిదీప్, ఫోర్ మెన్ శ్రీనివాస్, స్థానిక సిబ్బంది, సాదిక్ శ్రీను, నాగరాజు, చందు, రైతులు సర్గంబాల నర్సయ్య, సర్గం రాఘవులు, పడిదం వీరన్న, మంగి వెంకటరమణ, చూడి సుందర్ రెడ్డి, సురకంటి ఎల్లారెడ్డి, ఉప్పలయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి విజయవంతం

### - హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 13 :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన భూభారతి రెవిన్యూ సదస్సులలో అశ్వాపురం మండలం నుండి తొలి అప్లికేషన్ సక్సెస్ ఫుల్ గా రిజిస్ట్రేషన్ చేసారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మణిదర్ మీడియా తో మాట్లాడుతూ అశ్వాపురం రెవిన్యూ పరిధిలో జగ్గారం గ్రామ నివాసితుడు ఎల్లావుల శ్రీనివాస రావు గత ఫిబ్రవరి నెల లో మరణించగా, ఇటీవల వారు రెవిన్యూ సదస్సు లో దరఖాస్తు చేసుకొన్నారని, మేము ఆ భూమి కి సంబందించిన కుటుంబ సభ్యులందరికి నోటిస్ లు జారీ చేసిన 10 రోజుల తర్వాత ఎటువంటి అభ్యంతరాలు నమోదు కానందున బుధవారం రోజు శ్రీనివాస్ భార్య అయిన ఎల్లావుల ధనమ్మ కి రిజిస్ట్రేషన్



చేశామన్నారు. మండలంలో తొలి అప్లికేషన్ విజయవంతంగా రిజిస్ట్రేషన్ అయిందన్నారు. ఈ సందర్భంగా రైతు కుటుంబసభ్యులందరూ హర్షం వ్యక్తం చేస్తూ తహశీల్దార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుదీప్, రేణుక, సాగర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన

### - సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 13 :**

అశ్వాపురం మండలం లో గల సీతారామపురం గ్రామపంచాయతీ లో నెల్లిపాక గ్రామ పంచాయతీ లలో30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో తో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను గ్రామస్తులకు తెలియపరిచారు. పథకాలను సద్వినియోగపరుచుకోవాలని, మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్వో ఎం మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎఇ చక్రధర చారి పంచాయతీరాజ్



డిఇ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆవుల రవి, తెల్లం వీరభద్రం, ఎండి షరీఫ్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, కందుల లక్ష్మణ్, హర్ష నాయక్, గొల్లపల్లి నరేష్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల తిప్పలు

### - ఆధార్ కార్డుకు ఇచ్చేది 2 బస్తాలే

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 13 :** నెల్లిపాక ప్రాథమిక సహకార సంఘ పరిధిలో యూరియా కోసం రైతులు నానా తిప్పలు పడుతున్నారు. ఈ సంఘ పరిధిలో 8 గ్రామ పంచాయతీల పరిధిలో గల రైతులు ఉంటారు. నాలుగు రోజుల నుండి యూరియా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతవారం రోజుల నుండి రైతులు సంఘం చుట్టూ దేవుడి గుడి చుట్టూ తిరిగినట్టు యూరియా కోసం ప్రదక్షణలు చేస్తున్న క్రమంలో బుధవారం ఉదయం ఒక్క లారీ లోడ్ వచ్చింది. సుమారు 400 బస్తాలు, యూరియా వచ్చిన విషయం తెలుసుకున్న రైతులు ఆశతో సంఘం దగ్గరికి వస్తె ఆధార్ కార్డుకు రెండు బస్తాలు అని సిబ్బంది చెప్పటంతో అవాక్కయ్యారు. రైతు ఎన్ని ఎకరాల్లో సాగు చేసినా ఇచ్చేది మాత్రం ఇక్కడ రెండు బస్తాలని. సిబ్బంది ఆధార్ కార్డులు అన్ని తీసుకొని సీరియల్ ప్రకారం మనిషికి రెండు బస్తాలు ఇస్తున్నారు. ఈ రెండు బస్తాల యూరియా కోసం రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. ఇకపోతే ఇక్కడ డిఎపి, 20 20 సరుకు లేదు. ఒక్క రెండు బస్తాల యూరియా కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని, ఈ సంఘ పరిధిలో ఉన్న రైతులకు యూరియా డిమాండ్ కు తగ్గ సప్లై లేదని వర్షాలు పడుతుండటంతో పంటకు పోషకాల లో భాగమైన యూరియా అందించే సమయంలో అధికారులు, అవసరమైనంత యూరియాను సప్లై చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయం పై సంఘ సిఈఓ వెంకట్ ను ప్రభాత వార్త వివరణ కోరగా మూడు రోజుల నుండి యూరియా సరఫరా లేదని, సంఘం నుండి ఇండెంట్ పెట్టామని, బుధవారం ఒక లారీ మాత్రమే వచ్చిందని మిగిలిన ఇండెంట్ కూడా వస్తుందని అలాగే డిఎపి కూడా ఒకటి రెండు రోజుల్లో వస్తుందని, ప్రస్తుతానికి నానో డిఎపి ఉందని, ఏది ఏమైనా రెండు మూడు రోజుల్లో రైతులందరికీ అవసరమైనంత సప్లై చేస్తామని తెలిపారు.



## మత్తు పదార్థాల నిర్మూలనే మనందరి ధ్యేయం

### - ఇ బయ్యారం సిఐ వెంకటేశ్వరావు

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 13:**



మత్తు పదార్థాల నిర్మూలన పౌరులుగా మనందరి బాధ్యత అని మత్తు పదార్థాలు నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన "నశా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా



బుధవారం మండలం కేంద్రం పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. సి ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలు లేని భారతదేశాన్ని మనందరం నిర్మించాలని, మత్తు పదార్థాలు నిర్మూలన కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. దేశంలో మద్యం, గుట్కా, పొగాకు, మాదకద్రవ్యాలు వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించడం లేదా పూర్తిగా నిర్మూలించడం కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలతో కలిసి అవగాహన కల్పించాలని కోరారు. కళాశాల విద్యార్థులతో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ బృందం

**పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 13:**

విద్యార్థులలో ఫౌండేషన్ లిటరసీ నైపుణ్యాలను మెరుగుపరచడం, ప్రాథమిక విద్యను మరింత సమర్థవంతంగా అందించడం ఉపాధ్యాయుల లక్ష్యమని ఎంఈఓ నాగయ్య అన్నారు. జిల్లా ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ బృందం తో పాటు ఆయన మండల పరిధిలోని పిఎస్ గాండ్ల బయ్యారం, యుపిఎస్ చేగర్శల, పిఎస్



దుగినేపల్లి, భీమవరం పాఠశాలలను బుధవారం సందర్శించారు. పర్యటనలో భాగంగా విద్యార్థులలో నైపుణ్యాలను పరిశీలించారు. ప్రాథమిక విద్యను మరింత సమర్థవంతంగా అందించడంతో బోధన సంబంధించిన మెలకువలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా బృందంతో పాటు జానంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సిఆర్పిలు ముకేష్, సాంబశివరావు, పాపారావు పాల్గొన్నారు.

## ఘనంగా జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త :





ఇల్లందు ఏరియా లోని స్థానిక జెకె కాలనీ లోని సివిల్ డిపార్ట్ మెంట్ వద్ద ఐ ఎన్ టి యు సి యూనియన్ అనుబంధ సంస్థ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి సి అధ్యక్షుడు జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఇల్లందు ఏరియా ఇంచార్జీ గోదికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ జనక్ ప్రసాద్ ఈ వేడుకలు ను కాంట్రాక్ట్, ఔట్ సోర్స్,సివిక్ తదిర డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్న సుమారు 100 మంది కార్మికుల మధ్యలో జన ప్రసాద్ 73 వ జన్మది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోల్కొండ సత్యనారాయణ మాట్లాడుతూ కార్మిక సమస్యలను పరిష్కరించడంలో జనక్ ప్రసాద్ చేసిన సేవలు మరువలేని అన్నారు. కార్మికులసమస్యలను తన సమస్యలు గా భావించే మహా నేత , కార్మికుల హక్కుల కోసమే కాకుండా రావలసిన హక్కుల కోసం పోరాడే నేత.నిరంతరం కార్మికుల మధ్య మరియు ప్రజల మధ్య ఉండే లీడర్.వారు రాబోవు కాలంలో అత్యున్నత పదవులు చేపట్టాలని, ఎమ్మెల్యేగా ఎదగాలని, వారికి, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలతో వుండాలని, అదేవుణ్ణి కోరుకుంటు అయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి యూనియన్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు పెరుగు వెంకటేశ్వర్లు, సంభా, చారి, విజయ్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త :



ఇల్లందు ఏరియాలోని కె.ఓ.సి.(కోయగూడెం) ఉపరితల గని వద్ద మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ, ఇల్లందు ఏరియా లోని ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి మరియు ఉత్పాదకత సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ యొక్క పనితీరు ఉత్పత్తి వ్యయం ఇల్లందు ఏరియా లో కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించడం పై మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ నందు తెలిపారు. యంత్రాల పని గంటలు పెంచాలని, సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, ఎటువంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. తదుపరి ఉద్యోగుల నుండి ఈ కార్యక్రమానికి సంభందించిన సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి.యం. రామస్వామి, కె.ఓ.సీ పి.ఓ. గోవింద రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహారాజు, ఏజీయం ఐ ఈ డి గిరిధర్ రావు, డీజీయం పర్సనల్ అజీర తుకారాం, సీనియర్ అకౌంట్ మురళి, గని మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్,అధికారుల సంఘం నుండి బి నాగేశ్వర్ రావు, గుర్తింపు సంఘం నుండి కే వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్యసంఘం నుండి రామకృష్ణ, సంక్షేమ అధికారులు మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధించడంపై ప్రతిజ్ఞ

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:



ఇల్లందు సింగరేణిజిఎం కార్యాలయము, గనులు, విభాగాలలో మాదకద్రవ్యాలు నిరోధించాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య జి.ఎం ఆఫీస్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించినారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అలాగే తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతూ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి అన్ని ఏరియాలలో ఈరోజు ప్రతిజ్ఞ చేస్తున్నామని మాదకద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు కానీ పై అధికారులకు గానీ తెలియపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఓ. టు. జి. ఎం రామస్వామి, ఏ.జీ.ఎం గిరిధర్ రావు,ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఏరియా రక్షణ అధికారి జాకీర్ హుస్సేన్, డీ.జీ.ఎం సివిల్ రవికుమార్, సర్వే అధికారి రామ్మూర్తి, ఎస్టేట్ అధికారి శివ, క్వాలిటీ అధికారి రాందాస్, డి.వైపిఎం శ్యాంప్రసాద్, అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీలో చేరేందుకు 20 వరకు అవకాశం..

ఇల్లందు టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ ఫస్ట్, సెకండ్, థర్డ్ ఇయర్లో ప్రవేశాల కొరకు ఈనెల 20వ, తేదీ వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్పయ్య, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బి. నాగేశ్వరరావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. బిఏ, బీకాం, బిఎస్సి నందు చేరదలుచుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్, ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసి ఉండాలన్నారు. గిరిజన విద్యార్థులకు ఫీజు 500 రూపాయలు, ట్రాన్స్ జెండర్లకు ఉచితంగా విద్య నందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13:

రానున్న 72 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పినపాక ఏజెన్సీ ప్రాంతంలో వాగులు, వంకలు,చెరువులు పొంగే అవకాశం ఉన్నందున చేపలు పట్టడం, ఈత కోసం లేదా దాటడం వంటి పనులు చేయరాదని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వరదలు సంభవించే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలకు సమాచారం అందించాలని అధికారులకు ఆదేశించారు. నదులు, కాలువలు, కల్వర్టుల వద్ద నీటికి దగ్గరగా వెళ్లకూడదని, ప్రమాదకర ప్రదేశాలను దాటేందుకు ప్రయత్నించరాదని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో పారిశుద్ధం కాపాడి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉండాలని, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా కు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రులలో అత్యవసర సేవలకు ఆటంకం రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కంట్రోల్ రూమ్‌లకు సమయానుకూల సమాచారం అందేలా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.వర్షాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సహాయ సహకారాలు ముఖ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం ప్రకటన లో తెలిపారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ట్రంపు,మోడిల దిష్టిబొమ్మ దగ్ధం

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 13, ప్రభాతవార్త :



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలను దేశంలో అమలు చేస్తూ కార్మిక రైతాంగ వ్యతిరేక పద్ధతులను అవలంబిస్తున్న ప్రధాని మోడీ ట్రంపుల దిష్టిబొమ్మలను అఖిలపక్ష ఆధ్వర్యంలో దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఈ సంఘాల నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు వ్యతి రేక కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని ప్రభుత్వ రంగ పరిశ్రమలు,వనరులు, అడవులను,సహజ సంపదల ను,స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు అమ్మివేస్తున్నదని వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ కబంధ హస్తాల్లో బంధించేందుకు రైతు వ్యతిరేక చట్టాలను కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని,ట్రంప్ తో చెలిమి కొనసాగిస్తున్న మోడీ దేశాన్ని ట్రంపుకాళ్ల కింద పెట్టి 140 కోట్ల భారత ప్రజల ఆత్మాభిమానాన్ని తాకట్టు పెడుతున్నారని సంయుక్త కిషన్ మోర్చా,కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. మోడీ ప్రభుత్వం 2020..21 కాలములో రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని,దీనికి వ్యతిరే కంగా దేశవ్యాప్తంగా రైతు సంఘాలన్నీ ఐక్యంగా సంవత్సర న్నర కాలంపాటు నిర్వదిక పోరాటం చేయడంతో మోడీ ప్రభుత్వం వెనకకు తగ్గిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తానని హామీ ఇచ్చిన మోడీ వాటిని రద్దు చేయలేదని,స్వామి నాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులకు మద్దతు ధరలు అమలు చేయటం లేదని ఆరోపించారు. 2020లో 29 కార్మిక చట్టాలను రద్దుచేసిన మోడీ ప్రభుత్వం నాలు గు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని 50 కోట్ల భారత కార్మిక వర్గం సమ్మెలు చేసినా దున్న పోతు మీద వర్షంపడినట్లు తన కార్పొరేట్ ప్రయోజనాల కోసం లేబర్ చట్టాలను వెనకకు తీసుకోలేదని విమర్శించారు. దేశంలో ఉత్పత్తులపై ట్రంపు ప్రభుత్వం విచ్చలవిడిగా టాక్సు విధిస్తున్నా మోడీ నోరు విప్పటం లేదని,ట్రంపును కాపాడేందుకు మోడి జోడిగా మారి గులాంగిరి చేస్తున్నాడని నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శంకర్ ఎస్ ఏ నబీ, జై సీతారామయ్య, ఎం రాజు, డానియల్, తుపాకుల నాగేశ్వరరావు, ఆలేటి కిరణ్ బంధం నాగయ్య మల్లెల వెంకటేశ్వర్లు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు నాయకులు ఎండీ.రాసుద్దీన్, అజయ్, బాస శ్రీను, తాళ్లూరి కృష్ణ, కొండపల్లి శ్రీనివాస్, రావూరి ఉపేందర్ రావు, డి.మోహన్ రావు,కె. రఘు, కే.సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు

ఇల్లందు టౌన్, ఆగస్ట్ 13, ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆడబిడ్డ, ఫైర్ బ్రాండ్, మాజీ మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి జన్మదిన వేడుకలను బుధవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో భారీగా మహిళల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీ కార్మిక వాడలో జన్మదిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోదికొండ శ్రీదేవి మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో రేణుకా చౌదరి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇల్లందు లేక్ పార్క్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మ అంటే నేనున్నానని అభయ హస్తం ఇచ్చి మహిళలను ముందుకు తీసుకొని పోవడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో రేణుకా చౌదరి మరెన్నో పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# జిసిసి కార్యాలయాన్ని సందర్శించిన

## గిరిజన సహకార సంస్థ

## చెర్మన్ కోట్నాక్ తిరుపతి

**దమ్మపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక్ తిరుపతి దమ్మపేట జిసిసి బ్రాంచ్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. కాగా ఆయనకు బ్రాంచ్ మేనేజర్ పాపారావు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి బాధ్యతతో బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ ముందుకు పోవాలన్నారు. దమ్మపేట బ్రాంచ్ లో ఎటువంటి అవినీతి, అవకతవకలకు చోటు లేకుండా పనిచేయాలని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



తప్పు చేస్తే ఎంతటి వార్కినైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఎవరు పనిచేసిన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దమ్మపేట బ్రాంచ్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది డీలర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. జిసిసి గోదాములను పరిశీలించి వర్షాకాలంలో గోదాంలో నిల్వ ఉన్న సరుకు పాడవకుండా, తడవకుండా ఉండేందుకు తీసుకోవలని జాగ్రత్తలను ఆయన తెలియజేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలోని సుమారు మూడున్నర ఎకరాల భూమిలో జామాయిల్ తోటకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిసిసి సంస్థ స్థలంలో ఉన్న జామాయిల్ తోట రికార్డులు లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు నివేదించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, అశ్వరావుపేట నియోజకవర్గం సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఫజల్ భక్షి , జిసిసి భద్రాచలం డివిజనల్ మేనేజర్ సమ్మయ్య, దమ్మపేట మేనేజర్ పాపారావు, భద్రావలం మేనేజర్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులకు చావు కేకలు వినిపించడం లేదా....?

జాతీయ రహదారిలో

నిత్యం చావు కేకలే...!

అర్తనాదాలు, రోధనలతో రోడ్డున

పడుతున్న కుటుంబాలు

అడుగడుగునా గుంతలమయంగా

మారిన రహదారులు

రోడ్డు ప్రమాదాలకు నిలయంగా

మారిన కొణిజర్ల...?

ఒక్కో కేలోమీటర్ కు పదుల

సంఖ్యలో గుంతలు

కానరాని హెచ్చరిక,సూచిక

బోర్డులు...!

ప్రజల ప్రాణాలతో చెలగాటం

ఆడుతున్న ఆర్అండ్ బి

అధికారులు...?

ప్రజల ప్రాణాలు


కాపాడాలని విజ్ఞప్తుల వెల్లువ

**కొణిజర్ల ఆగస్టు 13 ప్రభాత వార్త:**

జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న కొణిజర్ల మండలం అను నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది అనడంలో సందేహం లేదనిపిస్తుంది. ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని భయం భయంగా వెళ్లవలిసిన దుస్థితి దాపరించింది. అను నిత్యం చావు కేకలతో, రక్తపు మడుగులతో రోడ్లన్ని, ప్రాణాలు కోల్పోతూ, కొట్టు మిట్టడుతున్నా గాని కనీసం కనికరం చూపని నిరక్ష్యపు అధికారుల తీరు, కల్లుండి చూడని కాబోజులా



పాలకులు వ్యవహరిస్తున్న దౌర్భాగ్య దుస్థితి పై ప్రభాత వార్త ప్రత్యేక కథనం. వివరాల్లోకి వెళ్తే కొణిజర్ల మండల పరిధిలో గుండా ఖమ్మం నుండి వైరా సత్తుపల్లి జాతీయ రహదారి మార్గం ఉండగా అను నిత్యం వేల సంఖ్యలో ప్రజలు, వివిధ వాహనాల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఖమ్మం నుండి వెంకటాయపాలెం వరకు డివైడర్ తో కూడిన నాలుగు లైన్ల రోడ్డు రహదారి నిర్మించినారు. ఆ తదుపరి తనికెళ్ళ పరిధిలో నుండి వైరా వరకు జాతీయ రహదారి ఇరుకు మార్గం కావడానికి తోడు, వాహన దారులు తమ వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతుండడంతో తనికెళ్ళ, కొణిజర్ల, పల్లిపాడు గ్రామాల పరిధిలో అను నిత్యం, ప్రతిరోజూ రెండు, మూడుకుపైగా వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటూ ఉండడం పరిపాటిగా మారింది, ఈ ప్రమాదాల్లో కొందరు ప్రాణాలు కోల్పోతుండగా, మారి కొందరు కాళ్ళు, చేతులు విరిగి హాస్పిటల్ పాలు కావడం విశేషం. ఇలా రోడ్డు పైనే ప్రజలు విగత జీవులుగా మారి శవాల కొట్టులు తరుకుతున్న దుస్థితి దాపరించింది. మృతి చెందిన వారి కుటుంబాలు రోడ్డున పడి అర్తనాదాలు పెడుతూ రోదిస్తున్న తీరు చూపరులను కంట తడి పెట్టిస్తున్న తీరు వర్ణనాతీతం.. ఇలా సంవత్సరం పొడవునా గాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి లెక్క తీస్తే సుమారు మూడు వందలకు పైచిలుకు ఉండగా, మిగతా వారు ప్రాణాలతో బయటపడి కాళ్ళు, చేతులు విరిగిన ఘటనలు వెయ్యికి చేరువలో చోటుచేసుకుంటూ ఉండడం గమనార్హం. ఇంతటి ఘోరాతి ఘోరంగా మండలంలో తరచూ రోడ్డు ప్రమాదాల రూపంలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా



గానీ, పట్టించుకున్న నాధులే కరువైనారు.. రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేలా ప్రజలను ప్రభావితం చేసి, గత ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో ముఖ్య కార్యభూమిక పోషించిన జిల్లాలో ఉన్న డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వీరిరువురూ నిత్యం ఈ రహదారి గుండా ప్రయాణం చేస్తున్నా గాని, అడుగడుగునా గుంతలమయంగా అద్వాన్నంగా రహదారి ఉన్నా గాని పట్టించుకోవడం లేదని మండల వసులు విమర్శిస్తూ మండిపడుతున్నారు. వాస్తవానికి రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు రోడ్డు భద్రత, ప్రమాణాలను పాటిస్తూ, హెచ్చరిక, సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలి. కాని అవి ఎక్కడా కూడా లేకపోవడం అధికారులు నిరక్ష్యపు పనిని ప్రశ్నిస్తుంది. కాగా ఇటు జాతీయ రహదారిలో ఖమ్మం నుండి భద్రాచలం వరకు ఈ జాతీయ రహదారిలో ప్రజలు ప్రయాణిస్తున్న ఈ రహదారిలో ఒక్కో కిలోమీటర్కు పదుల సంఖ్యలో గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిన దుస్థితి నెలకొన్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్న పరిస్థితులు లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు స్పందించి ఖమ్మం నుండి వైరా వరకు ప్రత్యేక డివైడర్ తో కూడిన నాలుగు వరుసల రహదారి మార్గాన్ని నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు ముక్త ఖంఠంతో కోరుతున్నారు.




# కామ్రేడ్ సీతారామ్ ఏచూరికి ఘన నివాళి

**దమ్మపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:**



కామ్రేడ్ సీతారాం ఏచూరి 73వ జయంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీఆధ్వర్యంలో బుధవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండకార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఉన్నచదువులు చదివినప్పటికీ తన జ్ఞానాన్ని సమయాన్ని మొత్తాన్ని పేదలు, కష్టజీవుల సమస్యలు పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడిన మహనీయుడనికొనియాడారు. చట్టసభల్లో రాజ్యసభ ఎంపీగా ఎన్నికైనప్పుడు దేశంలో ప్రజలుఎదుర్కొంటున్న అనేక సమస్యలు పార్లమెంట్లో చర్చకు వచ్చేటట్టు ప్రయత్నంచేశారని అన్నారు. మన దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని అమెరికా లాంటిదేశాలకు తలవంచకూడదని సమయం వచ్చినప్పుడల్లా దుయ్యబట్టే వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ మండల కమిటీసభ్యులు కొప్పుల శ్రీను కేశవరావు, కొలిగిపోగు శ్రీనివాసరావు రఘురామ్మోహన్‌రావు సూర్యనారాయణ బ్రహ్మయ్య సుమంత్ తదితరులుపాల్గొన్నారు.

# అంకంపాలెం ట్రైబెల్ వెల్ఫేర్ కళాశాలను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:**



దమ్మపేట మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో గల ట్రైబెల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ క్రమంలో హాస్టల్ నిర్వహణలో లోపాలను చూసిన ఎమ్మెల్యే జారె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాసిరకంగా ఉండటం, వంటకుఉపయోగించే కూరగాయలు పరిశీలించి నాణ్యత లేకపోవడంతో తీవ్రంగా మందలించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తెలపాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులను ఆదేశించారు.



# కామేపల్లిలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

-పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు

-జలకళను సంతరించుకున్న చెరువులు

-ముమ్మరంగా సాగుతున్న వరి నాట్లు

-వరి నాట్ల విధానంపై అవగాహన కల్పిస్తున్న ఏవో తారా దేవి

**కామేపల్లి, ఆగష్టు 13 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలంలో గత కొన్ని రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీంతో మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీల్లో సాగునీటి వనరులు నీటితో నిండి కళకళ డుతున్నాయి.వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి.చెరువులు అలుగులు పోస్తూ జలకళను సంతరింప జేస్తున్నాయి.దీంతో మండల వ్యాప్తంగా వరి నాట్లు జోరుగా సాగుతున్నాయి.మండల వ్యవ సాయ శాఖ అధికారి బి.తారా దేవి,ఏఈవో లు క్షేత్రస్థాయిలో పర్యటించి స్వయంగా నాట్లు వేసి నాట్ల విధానంలో అనుసరించాల్సిన పద్ధతులు, సాగులో మెలకులపై అవగాహన కల్పిస్తూ చైత న్య పరుస్తున్నారు.గత సంవత్సరం వానాకాలం లో మండలంలో వరి పంట 6057 ఎకరాలలో రైతులు సాగు చేశారు.అదే విధంగా మొక్కజొన్న పంట 29 ఎకరాల్లో,మిరప పంట 8600 ఎకరాల లో,పత్తి పంట 11,386 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది.ఈ సంవత్సరం వాన కాలంలో ఇప్పటి వరకు పత్తి పంట ను సుమారుగా 15000 ఎకరా లలో సాగు చేశారు.ఇప్పటివరకు సుమారుగా మండలంలో 3000 ఎకరాలలో వరి పంటకు సంబంధించి నాట్లు వేస్తూ ఉన్నారు.గతంలో పడిన వర్షాలకు,ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మండలంలో సాగునీటి వనరులు నిండి ఉధృ తంగా ప్రవహిస్తున్నాయి.భారీ వర్షాల దృష్ట్యా పంటల సాగులో రైతులు అనుసరించాల్సిన పద్ధతులపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండ టంతో మండలంలో వ్యవసాయ రంగ అభివృద్ధి ఆశాజనకంగా కొనసాగుతుంది.దీంతో రైతులు, వ్యవసాయ కూలీల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.

## ఎంపీ రేణుక చౌదరి పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

**కారేపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త:**



రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి పుట్టినరోజు వేడుకలను సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ సమీపంలో గల కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో కాంగ్రెస్ నేతలు బుధవారం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ఎంపీ రేణుకా చౌదరి పాత్ర కీలకమైంది అన్నారు. గతంలో ఎంపీ నిధుల ద్వారా ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. ఎంపీ ఇన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ధరావత్ బద్రు నాయక్, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, ధరావత్ వెంకటేశ్వర్లు(డీవీ), గూగులోత్ వీరన్న, (పులి) స్వరూప జయంత్, పార్వతి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎంపీ రేణుక చౌదరి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

## విద్యార్థులకు వస్తువులు వితరణ

**కారేపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త:**



రాజ్యసభ సభ్యులు గార పాటి రేణుక చౌదరి పుట్టిన రోజు పురస్కరిం చుకొని, పోలంపల్లి మాజీ సర్పంచ్ సహకారంతో బుధ వారం ప్రాథమిక పాఠశాల మోకాళ్ళ గుంపు, పోలంపల్లి, యుపి ఎస్ పోలంపల్లి గేట్ తండ పాఠశాల విద్యార్థులకు టైం,బెల్ట్, బ్యాడ్జ్ పెన్నులు, పెన్సిల్లు రేజర్లు అందజేశారు. సందర్భంగా మాజీ సర్పంచ్ బద్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. అయితే విద్యార్థుల కోసం తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్, పోలంపల్లి అజ్మీరా దశ్రు నాయక్, పోలంపల్లి గేట్ తండ దారావత్ రాములు నాయక్, మాజీ సర్పంచ్ అల్లం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ప్రభాకర్, మాజి విద్యా కమిటీ చైర్మన్ లు లకవత్ మంగీలాల్ బానోతు భీముడు ,రాందాస్, జరపల కిషన్, పండు వినాయక్, మోహన్ సింగ్, విష్ణు, ఈశ్వర్ పాల్గొన్నారు

## రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లిలో ధర్నా

-నిబంధనలను తొలగించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని డిమాండ్

**కామేపల్లి, ఆగష్టు 13 ప్రభాత వార్త:**



కామేపల్లి లో రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.ప్రభుత్వం వివిధ రకాల నిబంధ నలను తొలగించి రైతులకు సరిపడా యూరియాను అందజేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక వ్య వసాయ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు.డిమాండ్లతో కూడిన మెమోరండంను ఏఓ బి.తారా దేవి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు అందజేశారు.అనంతరం రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ రైతులకు సరిపడా యురియాను అందుబాటులో ఉంచా లని లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో బాదావత్ శ్రీనివాస్,రైతు సంఘం మండల అద్యక్ష కార్య దర్శులు బాల కృష్ణ,సకినాల శ్రీనివాస్,బావు సింగ్,దుగ్గి అనంతరాములు,ఎట్టి రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల వేదిక ఏఐఎస్ఎఫ్

జిల్లా నాయకులు సాయి

**కారేపల్లి : ఆగస్టు 13 ప్రభాతవార్త:**




అలుపెరగని సమరశీల ఉద్యమాల వేదిక, దేశానికి ఎందరో త్యాగధనులను అందించిన మొట్ట మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్. స్వాతంత్ర పోరాట స్పూర్తితో తెలంగాణ ఉద్యమ వారసత్వంతో నిత్యా రంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘమనిఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయి ఆకాష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్ అరుణ శ్వేత పథకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగామాట్లాడుతూస్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామంలో ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం అన్నారు. 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ లక్నో నగరంలో ఏర్పాటు కాబడి నేటికీ 89సంవత్సరాలు పూర్తి చేసుకుని 90వ వసంతాలు అడిగిపెట్టి సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్. మెకాలే విద్యావిధానం మాకొద్దంటూ విద్యారంగంలో సంస్కరణల కోసం పోరాడి, కొఠారి కమిషన్ సిఫారసుల అమలు చేయాలని పోరాటం చేసిన ఘనమైన చరిత్ర ఈ సంఘానిదేనన్నారు..“చదువుతూ పోరాడు చదువు కై పోరాడు“ అన్న నినాదంతోని విద్యారంగ పరిరక్షణ కోసం బహుముఖ పోరాటాన్నినిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కిరణ్ మహేష్ సాత్విక నరేందర్ ఉమామహేశ్వరి గోపి నిహారిక తదితరులు పాల్గొన్నారు




## ఆర్మీ జవాన్ అనిల్‌కు అశ్రునివాళి

-సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

-కారేపల్లి క్రాస్ రోడ్డు నుండి సూర్య తండ వరకు భారీ బైక్ ర్యాలీ

-8 నెలల బాబుని ఎత్తుకొనిహృదయవిదారకంగా రోదించిన భార్య

**కారేపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త:**



సరిహద్దుల్లో 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ కాశ్మీర్ లోయలో జరిగిన ప్రమాదంలో వీరమరణం పొందిన ఖమ్మం జిల్లా సింగరేణి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బానోత్ అనిల్ కుమార్ కు అభిమానలోకం కన్నీటి వీడ్కోలు పలికింది. ఖీవీరుడా నీకు వందనం.. అమరుడా నీకు వందనంఖీ అంటూ నినదిస్తూ హోరెత్తించింది. అంతకుముందు ఆర్మీ అధికారులు అనిల్ భౌతిక కాయాన్ని ఆర్మీ వాహనంలో తీసుకురాగా, కారేపల్లి ఎక్స్ రోడ్ నుండి నుంచి స్వగ్రామం సూర్య తండా వరకు 10 కిలోమీటర్లు భారీ ర్యాలీ తీశారు. ఆర్మీ అధికారులు భౌతికకాయాన్ని మోసుకొచ్చి ఇంటి ముందు వేదికపై ఉంచగా, భార్య రేణుక తల్లి సాలు అన్న ప్రసాద్ కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. అనంతరం అశేష జనవాహిని మధ్య ఇంటి నుంచి అంతిమ యాత్రగా వెళ్లి, పొలం వద్ద సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. స్వగ్రామానికి భౌతికకాయంఆర్మీ అధికారులు ఆర్మీ వాహనంలో అనిల్ భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్డు వద్దకు ఆర్మీ వాహనం చేరుకోగానే, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తోపాటు కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు ఎదురెళ్లారు. అక్కడి నుంచి అశేష జనవాహిని మధ్య భారీ మోటర్ సైకిళ్ల ర్యాలీగా కారేపల్లి చేరుకున్నారు. విద్యార్థులు అధికారులు గ్రామస్తులు జాతీయ జెండాలు పట్టుకొని వీడ్కోలు పలికారు. ఇంటికి కొద్ది దూరంలోనే ఆర్మీ జవాన్లు వాహనాన్ని ఆపి భౌతిక కాయాన్ని దింపి, భుజాలపై మోసుకొచ్చారు. అప్పటికే ఇంటి ముందు సిద్ధం చేసిన ప్రత్యేక వేదికపై భౌతికకాయాన్ని సందర్శనార్థం ఉంచగా, అనిల్ భౌతికకాయంపై సతీమణి రేణుక తల్లి సాలు కి సోదరుడు ప్రసాద్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదించారు.అశేష జన వాహిని మధ్య అంతిమయాత్రఅనిల్ అంతిమ యాత్రలో అశేష జనం పాల్గొన్నారు. మండలంలోని చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళి అర్పించారు. సందర్శన అనంతరం అనిల్ భౌతికకాయాన్ని ఆర్మీ అధికారుల వాహనంలో ఎక్కించగా, అభిమానులు, ప్రజలు నాయకులు ఒక్కసారిగా ఖీవీరుడా వందనం.. జై జవాన్ఖీ అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం అశేష జనవాహిని మధ్య అంతిమ యాత్ర చేపట్టగా,ఆర్మీ అధికారులు కవాతుగా పార్థీవదేహాన్ని గ్రామానికి ఒక కిలోమీటర్ల దూరంలోని దూరంలోని పొలం వద్దకు తీసుకెళ్లారు. దారిపొడవునా జనం కనిపించారు.సైనికలాంచనాలతో అంత్యక్రియలుఅనిల్ భౌతిక కాయానికి ఆర్మీ అధికారులు సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించారు. ముందుగా గౌరవవందనం చేశారు. పార్థీవ దేహంపై ఉన్న జాతీయ జెండాను, అనిల్ యూనిఫాంను ఆయన సతీమణి రేణుకకు అర్మీ అధికారి అందించారు. ఆ తర్వాత భార్య రేణుక 8 నెలల బాబును ఎత్తుకొని అయాన్ తండ్రి చితికి నిప్పంటించగా, ఆర్మీ అధికారులు గౌరవంగా గాల్లోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపారు.ప్రముఖుల నివాళిజవాన్ అనిల్ భౌతిక కాయం వద్ద పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ బానోత్ చంద్రావతి బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తురక నారాయణ మాజీ ఎమ్మెల్యే సతీమణి బానోత్ మంజుల మదన్ లాల్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ సింగరేణి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ హీర లాల్ మాజీ ఎంపీపీ లు బానోతు దేవుల నాయక్ భానోత్ పద్మావతి అజ్మీర్ వీరన్న ధారావత్ బద్రు నాయక్ పెదపోయిన ఉమాశంకర్ బానోతు రామ్మూర్తి నాయక్ ధారావత్ బీముడు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు సూర్య తండా వచ్చి పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం పెట్టి నివాళులర్పించారు.

# ఆలమూరి పార్థివదేహానికి నివాళులు అర్పించిన డాక్టర్ మట్ట



*సత్తుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త :*
సత్తుపల్లి పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు సోదరి ఆలమూరి లలిత కుమారి బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి లలిత కుమారి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, దొడ్డ శ్రీను, చల్లగుల్ల కృష్ణ రావు, కమల్ పాషా, ఐ శ్రీను, సుబ్బారెడ్డి, మానుకోట ప్రసాద్ నరేంద్ర రెడ్డి, టోపీ శ్రీను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన దయానంద్



*పెనుబల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త :*
పెనుబల్లి మండలం, వీఎమ్ బంజర్ గ్రామం లో బుధవారం జరిగిన రిటైర్డ్ సీఐ జెన్నారెడ్డి నర్సి రెడ్డి సతీమణి జెన్నారెడ్డి విజయ దశదిన కర్మ కార్యక్రమం లో, పెనుబల్లి ఎన్ఎస్పి వద్ద కీ.శే. లు పోలు నాగమణి దశదిన కర్మ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని ఇరువురి చిత్రపటాలకు నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతారాములు, చీకటి రామారావు, చిన్న స్వామి, కిషోర్ పోతురాజు, పెనుబల్లి మండలం, బంజర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

## - 20 గ్రామాల్లో 132 చెక్కుల పంపిణి



*తల్లాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త:*
తల్లాడ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. దాదాపు 20 గ్రామాల్లో 132 మందికి రూ. 32 లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రంగం బంజర్‌లో కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి గ్రామంలో చెక్కులు మంజూరైన లబ్దిదారులను ఓ వేదిక ఏర్పాటు చేసి లబ్దిదారులకు స్వయంగా ఆమె పంపిణీ చేసి, ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, తూము వీరభద్రరావు, జక్కంపూడి కిషోర్, రాయల రాము, అడపా అనిల్ చౌదరి, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, కటికి కిరణ్, గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మమత, తాళ్ళ జోసెఫ్, బీరెడ్డి ముత్తారెడ్డి, దాసు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిలో వచ్చిన దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

## - జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



*తల్లాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త:*
భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం తహశీల్దార్‌తో భూ భారతిలో సక్సెషన్, మిస్సింగ్ నెంబర్లకు సంబంధించి దరఖాస్తులు ఎన్ని వచ్చాయి... ఎన్ని పరిష్కరించారు.. తదితర వివరాలను తహశీల్దార్ వి. సురేష్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సాదా బైనామాల దరఖాస్తులను ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాక ప్రారంభించాలని, అలాగే ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రెవెన్యూ పరంగా చేయాల్సిన భూ భారతి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో భూ భారతి లో తల్లాడ సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రంమలో గిర్దావర్ ఎం. భాస్కర్, ఆపరేటర్ రాథోడ్ పాల్గొన్నారు.

# నేడు జి.ఎం కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయండి...

## - బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్

*సత్తుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త :*



సింగరేణి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో గురువారం జరిగే ధర్నా జయప్రదం చేయాలని బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నా సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియుసి యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సింగరేణి పరిరక్షణకై దశల వారి ఆందోళనలో భాగంగా గురువారం కొత్తగూడెం జి.ఎం కార్యాలయం ముందు జరిగే ధర్నాలో సింగరేణి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని సమస్యల పరిష్కారానికి పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు (ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి), బాలాజీ (ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి), సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ కమిటీ నాయకులు, ఇతర ముఖ్య కమిటీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయండి

*కల్లూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:*



అర్హులైన మహిళలు వృద్ధ వనితలు, దివ్యాంగులు, కిషోర్ బాలికలకు, నూతన స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేర్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలని కల్లూరు ఐకెపి ఎపిఎం అశోక్ రాణి తెలిపారు. కల్లూరు లోని స్త్రీ శక్తి భవనంలో వివోఏలకు గ్రామ సమైక్యలకు శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. గ్రామ సమైక్యకు ఐదు నుంచి పది సంఘాలను వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని కోరారు. సంఘాలలో లేని వారిని గుర్తించి గ్రామీణ ప్రాంతాలలో సర్వే చేయాలని సూచించారు 15 నుంచి 18 సంవత్సరాలలోపు కిశోర బాలికలు, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులు సంఘాలలో లేనివారు స్వయం సహాయక సంఘాలు ఆగిపోయిన గ్రూపులను అవగాహన కల్పించి నడిపించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించి మరో వారం రోజుల్లో తయారుచేసి ఖాతాలు ప్రారంభించి ఆన్లైన్లో పొందుపరచాలని ఏపిఎం అశోక రాణి వివోఏ లను, గ్రామ సమైక్యలను కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వివోఏలు, గ్రామ సమైక్యలు పాల్గొన్నారు




# సింగరేణిలో ఘనంగా జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు...

*సత్తుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త :*



సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు బుధవారం జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ 73 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ కార్మిక పక్షపాతి జనక్ ప్రసాద్ అని సింగరేణిలో ఒక సాధారణ ఉద్యోగిగా ఉద్యోగంలో చేరి అంచలంచెలుగా ఎదిగి నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ తన జీవితాన్ని ప్రజల కోసం , కార్మికుల కోసం అంకితం చేశారని అన్నారు. గతంలో సింగరేణిలో జాతీయ సంఘాలకు దీటుగా క్లారికల్ అసోసియేషన్ స్థాపించడంతో పాటుగా వివిధ క్రాఫ్ట్ సంఘాలను స్థాపించి 72 క్రాఫ్ట్ సంఘాలతో సాజక్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని తెలియజేశారు. జనక్ ప్రసాద్ కార్మిక వర్గమే తన కుటుంబంగా భావించి ఎన్నో కష్టాలు నిర్బంధాలు ఎదురైన నిరంతరం కార్మికుల కోసం కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పాటుపడ్డారణి క్రాంతి కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు అశ్వక్ , మురళి , తిరుమలరావు , శ్రీనివాస్, సుధాకర్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన ఆర్యవైశ్యులు

*తల్లాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త:*



తల్లాడ ఆర్యవైశ్యులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌పై అభిమానం పెరిగింది. ఆమె గెలిచి ఏడాదిన్నర పూర్తి కావస్తుండగా మండల పర్యటనలో భాగంగా బుధవారం ఆర్యవైశ్య సంఘం నాయకులు వేమిశెట్టి నాగన్న ఇంటికి రాగా ఆయన సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యేను ఆడబిడ్డగా అభివర్ణించి సారెతో సన్మానించారు. నాగన్న మొదటి నుంచి ఎమ్మెల్యేకు విధేయుడిగా ఉన్నా మరి కొంత మంది వ్యాపారులు స్వతాహగా కాంగ్రెసే అయినా ఎందుకు ఇటీవల కాలంలో అంటి ముట్టన్నట్లుగా వ్యవహరించి నాగన్న ఇంట్లో జరిగిన కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సన్మానించారు. ఏది ఏమైనా ఆర్యవైశ్య సోదరులు అవకాశం కోసం ఎదురుచూస్తారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈ కార్యక్రమంలో గుర్రం శేషగిరిరావు, నంబూరి మోహన్‌రావు, మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి జవ్వాజి చిన్న నగేష్, మండల కార్యదర్శి జవ్వాజి పెద్ద నగేష్, కేతేపల్లి భాస్కరరావు, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, నంబూరి కనకదుర్గా ప్రసాద్, వేమిశెట్టి జగదీష్, అనుమోలు సర్వేశ్వరరావు, వేమిశెట్టి శంకర్, వేమిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగన్న తల్లి ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరించగా ఎమ్మెల్యే కూడా ఆమె యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



# మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

**◆టీఎస్ డబ్ల్యూఆర్డీసీ ప్రిన్సిపాల్ సునీత**

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త :

మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల(టీఎస్ డబ్ల్యూఆర్డీసీ) ప్రిన్సిపాల్ సునీత అన్నారు. మండలంలోని కోదాడ క్రాస్ రోడ్డు వద్ద గల మహిళా డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం సాధికారత శాఖ వారి ఆదేశానుసారం నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలు వ్యతిరేక ప్రతిజ్ఞ బుధవారం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సునీత మాట్లాడుతూ....మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, యువత గంజాయి, డ్రగ్స్, మద్యం, ధూమపానం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు,




అక్రమ రవాణా చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి సమాచారాన్ని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సునీత, అధ్యాపకులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**–రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినతుంబూరి దయాకర్ రెడ్డి**

నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ పది సంవత్సరాలు ఎన్నో కష్టాలను ఎదుర్కొని పోరాటం చేసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని ఆయన చెప్పారు. ఖమ్మం జిల్లాలో 9 మందిని కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికయ్యారన్నారు, ఖమ్మం జిల్లాకు రాష్ట్ర మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని ఆయన చెప్పారు. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వందకు, వంద శాతం అన్ని గ్రామాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చిన్న, చిన్న విభేదాలు ఉన్నా పార్టీలో పదవులు



లేకపోయినా, అందరూ కలిసి ఐక్యంగా పని చేయాలని ఆయన చెప్పారు. అధికారం ముఖ్యం కాదని, ప్రజల కోసం మనం పని చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఎవరిని నిలబెట్టిన గెలిపించుకోవాలని, పని చేసుకుంటూ పోతే పదవులు అవే వస్తాయన్నారు. డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, అందరూ కలిసి ఐక్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల సన్నహాక సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొడాలి గోవిందరావు, వంగవీటి నాగేశ్వరరావు, రాయ పూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మావిడి వెంకన్న, రాయపూడి నారాయణరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, రావెళ్ళ కృష్ణారావు, గుండా బ్రహ్మం, వాసంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్, వేగినాటి లక్ష్మి ్మ నరసయ్య, కొమ్మూరి నరేష్, మీసా ముత్తయ్య, మీసా నాగేశ్వరరావు, కట్టేకోల నాగేశ్వరావు, ఆరెకెట్ల గురవయ్య , గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం..

**రాకాసి తండా ఆకేరును పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్ అనుదీప్**

_ తిరుమలాయపాలెం, ఆగస్టు13 (ప్రభాత వార్త):



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరికతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో అధికారులు అప్రమత్తమయ్యారు. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా వద్ద సీతారామ ప్రాజెక్టు కాలువ నీళ్లు ప్రవహించేందుకు నిర్మించిన కాలవ వంతెనను ఆయన పరిశీలించారు. రాకాసి తండా రైతులు ఇటీవల స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పరిశీలించి నీటిపారుదల శాఖ అధికారులకు సూచనలు చేయగా, రాకాసి తండా వద్ద ఆకేరుకు అడ్డంగా ఉన్న మెటల్ రోడ్డును తొలగించారు. అనంతరం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, ఎవరికి సెలవులు ఇయొద్దని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గత సంవత్సరం సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని ఆయన దృష్టిలో ఉంచుకొని అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తొలిత అజ్మీర తండా గ్రామపంచాయతీ రాకాసి తండాలను ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, కూసుమంచి సిఐ సతీష్, నీటిపారుదల శాఖ డిఈ బాణాల రమేష్ రెడ్డి, తాహసిల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో ఎస్. కే. సిలార్ సాహెబ్, ఎంపీఓ. సూర్యనారాయణ, స్థానిక ఎస్సై కూచిపూడి. జగదీష్, పరిశీలించి రాకాసి తండా ప్రజలకు పలు సూచనలు చేశారు. ఏ సమయంలోనైనా ఆకేరు వరద ఉధృతి పెరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి స్థానిక అధికారులకు సమాచారం అందించాలని విలువైన వస్తువులు పశు సంపద లాంటి ముందే సురక్షి త ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, తాహసిల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో ఎస్. కె సిలార్ సాహెబ్, నీటిపారుదల శాఖడి. ఈ బాణాల రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త :

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30, 32 డివిజన్లకు చెందిన చల్ల రాములుకు రూ. 26500, పొన్నెకంటి గోపీనాథ్కు రూ.2600 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం 31 వ డివిజన్లో అందజేశారు. బాధితులు అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా లభించాయి. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెన్నం భాస్కర్ , పొన్నెకంటి రామకృష్ణ , మేళ్లచెరువు రవి , దండి రమేష్, ఏఐటీయూసీ నాయకులు ఆరంపుల సతీష్ ,టేకుమట్ల శ్రీను, వేర్పుల బ్రహ్మం, మేళ్లచెరువు గురవయ్య ,బద్దల మల్లయ్య, ఏర్పుల బాలు, నారపాటి వెంకటేశ్వర్లు, ఏర్పుల చిన్న, ఏపూరి పెద్ద గోపి ,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి గణపరపు ఉపేందర్, యువజన సంఘం సభ్యులు మామిడాల కిరణ్, పొన్నెకంటి రమేష్, మేళ్లచెరువు సాయి ,ఏర్పుల సాయి, జిల్లా మధు, టేకుమట్ల సిద్దు, నారపాటి ఇషాంత్ , అట్టూరి వినయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్‌ను అందుకున్న

## చెరువుమాధారం వాసి భాగ్యలక్ష్మి

నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :



చెరువుమాధారం గ్రామానికి చెందిన నందిగామ భాగ్యలక్ష్మి ్మ గోల్డ్ మెడల్ ను అందుకున్నారు. కాకతీయ యూనివర్శిటీలో లైబ్రరీ సైన్స్ కోర్స్ లో అత్యంత ప్రతిభ ను కనపరిచి ప్రధమ స్థానం ర్యాంకు ను సాధించారు. ఈ సందర్భంగా వైన్స్ చానల్సర్ ప్రతాపరెడ్డి, గ్రంధాలయం ఇంచార్జ రాధికరాణి ల చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు బుధవారం గోల్డ్ మెడల్ అవార్డు గ్రహిత భాగ్యలక్ష్మి ్మ ని ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులు రాజశేఖర్‌రాధ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## వరదలలో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

**పాలేరు డివిజన్ అధ్యక్షులు కేవి రామిరెడ్డి డిమాండ్**

నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :

వరదలలో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారంను వెంటనే ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు కేవి రామిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవన్ నందు స్థానిక విలేకరులతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు కేవి రామిరెడ్డి మాట్లాడుతూ రెండు, మూడు రోజులుగా జోరుగా కురుస్తున్న వర్షాల వలన బాలసముద్రం చెరువు అలుగు వాగు, కట్టలమ్మ చెరువు ఆయకట్టు ప్రాంతంలో సుమారు 300 ఎకరాలకు పైగా నాట్లు వేసిన వరి పొలాలు నీట మునిగి రైతులు పంట నష్టపోయారని ఆయన చెప్పారు. వరదలలో మునిగిపోయిన పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎకరానికి రూ.30 వేల రూపాయల చొప్పున రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రెండో విడత కలుపు తీసి ఎరువులు వేసిన పొలాలు కూడా వరదలో మునిగిపోయాయని మళ్లీ నాట్లు వేసుకోవడానికి విత్తనాలు, ఎరువులు, గడ్డి మందులు ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన కోరారు.

# సీతారామ లోగుట్టు

పైన కాలువ నీళ్ల స్లాబు లీకై టన్నెల్స్ లోకి



## నాసిరకపు నిర్మాణాలు

## ట్రైల్ రన్ కే బయటపడిన నిర్మాణ లోపాలు

## నాణ్యతకు తిలోదకాలు



**అశ్వాపురం, ప్రభాతవార్త**

అశ్వాపురం మండలంలో కుమ్మరిగుడెం వద్ద నుండి గోదావరి నీటిని ఒడిసిపట్టి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్ తదితర మూడు జిల్లాల భూములకు సాగునీరు అందించే క్రమంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పనుల్లో నాసిరకపు నిర్మాణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టు ను 4,15,621 ఎకరాలకు సాగునీటిని, మరో, 3,89,366ఎకరాల ఆయకట్టు స్థిరీకరించటానికి చేపట్టారు. గతంలో ఈ ప్రాజెక్టు వ్యయం 13,057.98 కోట్లకు అంచనా వేసి నిర్మాణం చేశారు.

### ఆదిలోనే హంసపాదు

సీతారామ ప్రాజెక్టు ద్వారా బిజీ కొత్తూరు పంప్ హౌస్ నుండి నీటిని ఎత్తి పోసాక నీళ్ల వెళ్లే ప్రాజెక్టు కాలువను అశ్వాపురం మండలంలో కాకతీయుల ప్రసిద్ధి గాంచిన తుమ్మల చెరువు ఆయకట్టు రైతుల భూముల మధ్యలోంచి నిర్మాణం చేశారు. ప్రాజెక్టు కాలువ పై భాగంలో సుమారు 2000 ఎకరాల్లో గుట్టల మధ్య విస్తరించి ఉన్న తుమ్మల చెరువు నిండితే వెళ్ళే అలుగు నీళ్ళని గోదావరి నదిలో కలిసే ఒక కాలువకు మళ్లిస్తారు. ఈ కాలువ మీదుగా ప్రాజెక్టు కాలువను నిర్మాణం చేశారు. ప్రాజెక్టు కాలువ కింద అండర్ టన్నెల్స్ 8 బ్లాక్ లు నిర్మించి ఆ నీళ్లను మళ్లించారు. ఈ అండర్ టన్నెల్స్ స్లాబు నాసిరకంగా పూర్తిగా పర్యవేక్షణ లోపంతో నిర్మించారు. గత నెలలో మంత్రులు వచ్చి బిజి కొత్తూరు పంప్ హౌస్ వద్ద మోటార్లు ఆన్ చేసి నీటిని కాలువలోకి విడుదల చేశారు. కొద్ది రోజుల ప్రవాహానికే ఇక్కడ ఏర్పాటు చేసిన అండర్ టన్నెల్స్ స్లాబు లీకై ప్రాజెక్టు కాలువ నీళ్ల టన్నెల్స్ లోకి చేరుతున్నాయి. కొండనాలుకకు మందేస్తే వున్న నాలుక వూడిందన్న చందంగా చెరువు వరద పొలాల మీద పడకుండా గోదావరికి పంపుతుంటే వీటికి ప్రాజెక్టు నీళ్ల తొడవుతున్నాయి. ఈ టన్నెల్స్ పై ఉన్న స్లాబును వ్ర న ర్ ర్ని ర్మి ం చ క పోతే, మ ర మ్ మ త్తు లు చేయక పోతే ఈ డ్యామేజీ పెద్దదై రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. గత నెలలో ప్రవాహానికి ములకలపల్లి మండలం వీకే రామవరం సమీపంలో 48.30 కి మీ వద్ద వరద ప్రవాహానికి సూపర్ పాసెజ్ కు సంభంధించిన 4 పియర్స్ లో ఒకటి కూలి పోయింది అంతే గాక కాలువ రివిట్ మెంట్ కూడా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఇంకా ఎన్ని సిత్రాలు చూడాలో.

షిల్ట్ తో పూడిపోయిన అండర్ టన్నెల్స్



### పర్యవేక్షణా లోపం

గత సంవత్సరం వచ్చిన భారీ వర్షాలకు , తుఫాన్ లకు తుమ్మల చెరువు అలుగు పోసి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరద వల్ల పొలాల మీద వరద పడి ఇసుక దిబ్బలు ఏర్పడి పంట నష్టం వాటిల్లింది . ఈ అలుగు వరద పంప్ హౌస్ దగ్గర ఒక పంపు నీళ్ళు ఎత్తిపోస్తే ఎన్ని నీళ్ల వస్తాయో అంతకు రెట్టింపు ఉంటుంది ఈ ప్ర వా హం. ఈ వరద వల్ల ప్రాజెక్టు కాలువ ని ర్మా ణం లో భాగంగా అలుగు నీళ్ల పోవటానికి ఏర్పాటు చేసిన 8 టన్నెల్స్ లో 6 టన్నెల్స్ పూర్తిగా మట్టి తో రాయి తో నిండిపోయాయి. పూడిపోయిన మట్టిని తీసివేస్తే ఇంకా ఎన్ని లీకులు ఉన్నాయి అనేది కూడా బయట పడుతుందని అందుకే దీనిని శుభ్రపరచట్లేదని కూడా సమాచారం. ఈ సీజన్లో చెరువు అలుగు పోస్తే నీళ్ల బ్లాక్ అయిన టన్నెల్స్ నుండి వెళ్లక చుట్టు ప్రక్కల పొలాలు సుమారు 100 ఎకరాలకు పైగా వరద చుట్టు ముట్టె ప్రమాదం ఉంది. పైగా సీతారామ ప్రాజెక్టు కాలువ కట్ట కూడా కొట్టుకు పోయే అవకాశం ఉంది. ఈ దుస్థితి రాకముందే టన్నెల్స్ నుండి మట్టిని రాయిని తీసివేసి వరద పొలాలను చుట్టుముట్టకుండా కాలువ లోకి మళ్లించాలని పరిసర ప్రాంతాల రైతులు కోరుతున్నారు. రైతులకు మేలు చేయటం కోసం నిర్మించిన ఈ ప్రాజెక్టు ఇక్కడ రైతులకు మేలు చేయక పోగా నష్టం కలిగిస్తుందని ఇది పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే జరుగుతుందని పలువురు రైతులు అంటున్నారు.

### డిజైనింగ్ లోపాలు

ప్రాజెక్టు డిజైనింగ్ లోపాల వల్లే పలు నష్టాలు జరుగుతున్నాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. అలుగు వరద పోయే కాలువకు ఎదురుగా టన్నెల్స్ నిర్మించకుండా కాలువను టర్న్ చేశారని ,అలా కాకుండా అండర్ టన్నెల్స్ ఎదురుగా నిర్మించినట్లయితే వచ్చిన వరద వచ్చినట్టే టన్నెల్స్ ద్వారా బయటికి వెళ్లిపోతే అండర్ టన్నెల్స్ పూడి పోయేవి కావని రైతులు ఆరోపిస్తున్నారు.

### అధికారుల నిరక్ష్య సమాధానం

పై విషయాలపై అధికారులను వివరణ కోరగా గత వేసవిలో టన్నెల్స్ లో పేరుకుపోయిన షిల్ట్ అంతా తీసివేశామని ఇంకా కొంత ఉందని అన్నారు, ఈ షిల్ట్ అంతా గత వానాకాలం వచ్చిన వరదలకు టన్నెల్స్ లో నిండి పోయింది. ఇప్పుడు వర్షాభావం వలన వరదలులేవు, వేసవిలో తీస్తే మళ్ళీ ఎలా పూడి పోయిందో. ఈ లోగుట్టు పెరుమాళ్లకు ఎరుక. ఇంకా అండర్ టన్నెల్స్ స్లాబు నాసిరకంగా ఉంది లీకులు అవుతున్నాయి అని తెలుపగా వాటిని వరద వల్ల వచ్చే ప్రెజర్ పోవటానికి మేమే ఏర్పాటు చేశాం లీకులను అనే సమాధానం, పై నుండి ప్రాజెక్టు కాలువ ప్రవాహం ఉంటే కింద ప్రేజర్ పైకి ఎలా పోతుందో వారికే తెలియాలి. ఇలా ఉంది అధికారుల వ్యవహార శైలి. అధికారులు తక్షణమే స్పందించి అండర్ టన్నెల్స్ ను శుభ్రపరిచి. టన్నెల్స్ పై స్లాబును మరమత్తులు చేయాలని లేకపోతే భవిష్యత్తులో భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు అభిప్రాయ పడుతున్నారు.

---

# నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ టార్గెట్ లక్ష్యాన్ని పూర్తి చేయండి

## మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంలో డీజీఎం యోహాన్

**సత్తుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆధ్వర్యంలో సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి, నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ



అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని జెవిఆర్ ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేశారన్నారు. అలాగే సింగరేణి సంస్థలో మన జేవిఆర్ఓసి అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేస్తున్నందుకు మనం గర్వపడాలని అలాగే మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగ పడుతుందనప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచాలని వారు కోరారు. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్. యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కమిటీ సభ్యులు ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, కే సూర్యనారాయణ రాజు డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఎస్ఓఎం బి రాజేశ్వరరావు , ప్రాజెక్టు ఇంజనీర్ డి. శ్రీనివాస రావు, మేనేజర్ ( ఆపరేషన్) జి కళ్యాణ్ రామ్ రక్షణాధికారి ఎస్ గోవిందు సీఎంఓ ఫిట్ సెక్రెటరీ సిహెచ్ దుర్గాప్రసాద్ రెడ్డి ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ జి నరసింహారావు ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రెటరీ ఎం రామారావు సీనియర్ పిఓ కే.దేవదాస్ ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు అధికారులు పాల్గొన్నారు.

---

# మదన్వాడలో పోలీసులకు, మావోలకు ఎన్కౌంటర్

## -ఇద్దరు ప్రధాన నక్సల్స్ హతం ?

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్గఢ్ రాష్ట్రం అంబాగఢ్చౌకి జిల్లాలోని మొహ్లా, మన్పూర్ లో నిర్వహిస్తున్న ఆపరేషన్ ప్రయాస్ పెద్ద విజయాన్ని సాధించింది. భద్రతా దళాలు ఇద్దరు ప్రధాన నక్సల్ నాయకులను హతమార్చినట్లు, వారిలో విజయ్ రెడ్డి, లోకేష్ సలామే మరణించినట్లు సమాచారం. కానీ రాజ్నందగావ్ ఐజి అభిషేక్ శాండిల్య ఎన్కౌంటర్ను ధృవీకరించారు కానీ మృతుల వివరాలు తెలియపరచలేదు. భీకర వర్షం కారణంగా డీఆర్జీ, ఐటీబీపీ భద్రతా దళ సిబ్బంది గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. దమ్మదగిన సమాచారం ప్రకారం, కాంకేర్ జిల్లాను ఆనుకుని ఉన్న సరిహద్దు పోలీస్ స్టేషన్ ప్రాంతమైన మదన్వాడలోని రెటెగావ్ కరెకట్టా గ్రామం మధ్య ఉన్న బండా పర్వతంలో నక్సలైట్లు మరియు డీఆర్జీ బృందం మధ్య భీకర ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎన్కౌంటర్లో కేంద్ర కమిటీ సభ్యుడు విజయ్ రెడ్డి, డీవీసీ లోకేష్ సలామే మరణించినట్లు సమాచారం.

## నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో సామాజిక చేకూర్పు – నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు విభిన్న ప్రతిభావంతుల సంఘాలు, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు, వయోవృద్ధుల సంఘాలు పైన శిక్షణ కార్యక్రమము మండల కేంద్రంలోని శ్రీ సాయి మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం విమోచన మాట్లాడుతూ మండలంలోని స్వయం సహాయక సంఘాల్లో చేరని మహిళలను నూతన సంఘాలు ఏర్పాటు చేపించి సంఘాలలో చేర్పించాలని అన్నారు. వృద్ధ, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు శ్రీనివాస్, గంగాధర్, మహేష్, మల్లేశం, మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్కం వజ్ర, కార్యదర్శి కొత్త మమత, కోశాధికారి కనపర్తి సారిక, మండల సమాఖ్య సిబ్బంది మోహన్, అంజలి, రవి, వివిధ గ్రామ సంఘాల ప్రతినిధులు మరియు వివో ఏ లు పాల్గొన్నారు.

## మొక్క జొన్న రక్షణ కోసం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని శ్రీరాముల పల్లిలో మొక్కజొన్న వేసిన రైతు మొక్కజొన్న కంకులను కోతులు, పిట్టలు వినకొండ ఉండడం కోసం రైతు గద్దం మల్లయ్య వినూత్నంగా ఆలో చించాడు గుట్ట పక్కన మొక్క జొన్న చేను ఉండటంతో కంకులను తినడానికి పిట్టలు ,కోతులు వస్తుండటంతో మొక్కజొన్న చేను చుట్టూ వల కట్టాడు అలాగే చప్పుడు కు పిట్టలు రాకుండా ఉండడం కోసం బీరు సీసాల ను తాడుతో కట్టెకు కట్టి చేను చుట్టూ వేలాడదీశాడు. పంటను కాపాడుకోవడానికి వినూత్నంగా ఆలోచించిన రైతును తోటి రైతులు అభినందిస్తున్నారు.

## ప్రజలకు మరింత చేరువగా పాలన

**-మంత్రి లక్ష్మణ్ కుమార్**

ఎండపల్లి ప్రభాత వార్త:

ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు పాలన మరింత చేరువైందని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో అందించడంలో అధికారులదే కీలక పాత్ర అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించి ఎంపిడివో ఉప్పారపు నరేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు అంకిత భావంతో పని చేసి ప్రజలకు సేవలందించాలని , ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపిడివో నరేష్ కుమార్, పిసిసి కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మాజీ సహకార సంఘం చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన స్వయం సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి

సెర్ప్ ఏపీఎం రవివర్మ

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలో నూతన స్వయం సహకార సం ఘాలు ఏర్పాటు చేయాలని సెర్ప్ ఏపిఎం రవి వర్మ కోరారు. మండల కేంద్రంలో బుధ వారం వివో ఏలకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఎం రవి వర్మ మాట్లాడుతూ మండలంలో 18 నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న మహిళలు స్వయం సహకార సంఘం లో లేనిచో వారిని గుర్తించి , వారితో నూతన స్వయం సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగులను, కిషోర్ బాలికలను సంఘ సభ్యులుగా చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు రవికుమార్, తిరుపతి, స్వామి, శశి కుమార్, మండల సమైక్య ఓబీలు రూపా కళ, మమత, రాధ, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోజున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. రామంచ గ్రామానికి చెందిన కాస్తం మంగయ్య అను వ్యక్తి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై సాయికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేయడం చట్ట విరుద్ధమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఈ తరహా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమంగా ఇసుక తరలించే క్రమంలో పట్టుబడిన వారు ఎవ్వరైనా కూడా ఉపేక్షి చేది లేదని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అంటున్నారు.

## గొలుసు డొంక రహదారి సమస్యను కమిషన్ దృష్టికి తీసుకువెళ్లిన మద్దులపల్లి యువకులు

కామేపల్లి, ఆగష్టు 13 ప్రభాత వార్త:



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో రైతులు పంట చేనులకు వెళ్లే గొలుసు డొంక రహదారి సమస్యను పరిష్కరించాలని గ్రామ యువకులు బుధవారం కమిషన్ కు విన్నవించా రు. పాత ఊరు గొలుసు డొంక సుమారు వెయ్యి ఎకరాలు పంట చేనులకు వెళ్లే రహదారి. కొందరు రైతులు పంట సాగు చేయడం వలన ఆక్రమణకు గురైనట్లు మద్దులపల్లి గ్రామాని కి చెందిన యువకులు హైదరా బాద్ కమిషన్ వద్దకు వెళ్లి సమస్యను విన్నవించారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను, గ్రామ యువకులు వై. వెంకటేశ్వర్లు, జె. వెంకటేశ్వర్లు నేషనల్ ట్రైబల్ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ కి ఫిర్యాదు చేయడంతో స్పందించి ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ కు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తానని హుస్సేన్ నాయక్ పేర్కొన్నట్లు జాలే శ్రీను యాదవ్ విలేకరులకు తెలిపారు.

## గ్రామీణ పేదల నిర్మూలనకై నూతన పొదుపు సంఘాల ఏర్పాటు.!

**-పొదుపు సంఘాల మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం**

**-కిషోర్ బాలికలు వయో వృద్ధుల నూతన గ్రూపుల ఏర్పాటుకు శిక్షణ**

**-ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సందీప్ కుమార్**

తిరుమలాయపాలెం, ఆగస్టు 13 పభాత వార్త:





రాష్ట్రంలో మహిళా పొదుపు సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా మార్చేందుకు ప్రభుత్వం ఎంతో దృఢ సంకల్పంతో ఉందని తిరుమలాయపాలెం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సంపత్ కుమార్ అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన ఓబి సభ్యులు వివోఎలా శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని ఉన్న గ్రామాలలో నూతన గ్రూపుల ఏర్పాటుకు కృషి చేయాలని, 15 నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలను నూతన పొదుపు సంఘాలుగా వయో వృద్ధులు, నూతనంగా వివాహమైన వారిని పొదుపు సంఘాలు, పెండింగులో ఉన్న వారిని యధావిధిగా కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్నపావలా వడ్డీ రుణాలు మహిళలకు ప్రమాద బీమా ఆరోగ్య బీమా తో పాటు పొదుపు సంఘాలు మహిళలు చేతి వృత్తుల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను తామే నిర్ణయించిన ధరకు బహిరంగ మార్కెట్లో విక్రయించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, దీనికోసం ఖమ్మం నగరంలో ప్రత్యేకంగా వ్యాపార సముదాయం నెలకొల్పిందని ఆయన వివరించారు. గ్రూపు సంఘసభ్యులుగాని, వివాహం జరిగిన వారుగాని విద్యను మధ్యలో ఆపి ఉంటె వారికోసం ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు మండలంలోని బచ్చోడు, పిండిప్రోలు గ్రామంలో పరీక్షలకు ఆసక్తి ఉన్నవారు పరీక్ష ఫీజు రుసుము చెల్లించి పరీక్షలకు సిద్ధం కావాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.సి.లు బండ్ల నాగేశ్వరావు, రవి, భీష్మ, వెంకన్న, అనిత, లక్ష్మి ఎ.జమీలమండల సమాఖ్య అధ్యక్షులు నసీన్, రేణుక, గ్రామ దీపికలు గ్రామ సమాఖ్య ఓబీలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ యువజన సంఘం ఎన్నిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ గాయత్రి మాత యువజన సంఘం నూతన కమిటీ ని నిర్వహించారు. అధ్యక్షులుగా తిప్పర్తి రాజకుమార్, ఉపాధ్యక్షులుగా మారుపాక లింగ బాబు, ఏదు లాపురం నరసింహ చారి, దుంపెటి సందీప్ ,ప్రధాన కార్యదర్శిగా సజ్జనపు రవి, సహాయ కార్యదర్శిగా ఇందూరు నిరంజన్ , కోశాధికారిగా శ్రీ కోటి నీలకంఠం, గౌరవాధ్యక్షులుగా దేవరకొండ కర్ణాకర్, సలహాదారులుగా పోలుకల దీపక్ ,తుమ్మనపల్లి బ్రహ్మచారి, కార్యవర్గ సభ్యులుగా ఎదులాపురం సాయికుమార్, రాగి వెంకటేష్, సజ్జనపు భూమా చారి, మండలజీ గురు చరణ్, దుంపేటి ప్రణయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన యువజన సంఘం కార్యవర్గాన్ని మండల,పట్టణ అధ్యక్షులు బలభక్తుల కిషన్,పోలుకల రాజగణేశ్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి పోలుకల రాజ గణేష్, దేవరకొండ కర్ణాకర్,ఏదులాపురం లక్ష్మణ చారి, తాడూరి సత్యనారాయణ, కట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

## పెరిగిన గోదావరి నీటిమట్టం

ధర్మపురి, ప్రభాతవార్త:

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో పాటు కడెం ప్రాజెక్ట్ నుండి నీటిని వదలడంతో ధర్మపురి గోదావరి నదిలో నీటిమట్టం పెరిగింది. వర్షాల కారణంతో వరద నీరు నదిలో చేరడంతో నది ప్రవాహం పెరిగింది. గోదావరి నదిలో నీటిమట్టం పెరగడంతో అధికారులు తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నదిలోకి భక్తులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## కళాశాల మైదానంలోకి ప్రైవేట్ వాహనాలకు తీసుకురాకూడదు

**సీఐ రాం నర్సింహారెడ్డి**

ధర్మపురి–ప్రభాతవార్త:

ధర్మపురి ప్రభుత్వ కళాశాల మైదానంలో విద్యార్థులు ప్రతిరోజు సాయంత్రం వేళలో ఆటలు ఆడుకుంటారని, వారికి ప్రమాదాలు జరగకుండా ప్రైవేట్ వాహనాలు కళాశాల మైదానంలోకి తీసుకురాకూడదని ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి పేర్కొన్నారు. కళాశాల మైదా నంలో తరచుగా బైకులు, కార్లు నేర్చు కోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుం టున్నాయని, ఇకనుండి మైదానంలో బైకులు, కార్లు నేర్చుకోవడం నిషేధించడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం వేళలో విద్యార్థులతో పాటు ఇతర చిన్నపిల్లలు మైదానంలో గడుపుతున్నారని కావున ప్రైవేట్ వాహనాలకు మైదానంలోకి అనుమతి లేదని, ఇట్టి విషయాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేదా కళాశాల ప్రిన్సిపాల్ అనుమతి లేకుండా వాహనాలు మైదానంలోకి వెళ్లడం, పార్కింగ్ చేయడం నిషేధమని సి ఐ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి**

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో బుధ వారం నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కంబల్ల తిరుపతి, నాయకులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, గుర్రం తిరుపతి రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, ,తీర్మాని నరసింహారెడ్డి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, రాచకొండ ఆనంద్, ముద్దం మల్లేశం, ,మడిగల తిరుపతి, సురకంటి రాఘవరెడ్డి, సొల్లేటి సంతోష్, నాగుల రాజశేఖర్ గౌడ్, భోగ లక్ష్మీ నారాయణ, పెంటల శ్రీనివాస్, సొయిల్ల ఎల్లయ్య, కంబల్ల ముని, తోడేటి మల్లేష్, వెలకంటి కిషన్, నుంసావత్ చిరంజీవి, పట్నూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు ఆదర్శనీయం

**- మణుగూరు ఎంఈవో స్వర్ణ జ్యోతి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13 :**

మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సేవలు ఆదర్శనీయమని ఎంఈవో జి.స్వర్ణ జ్యోతి అన్నారు. ఆమె బుధవారం సాంబాయిగూడెం జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు యూనిఫామ్, టై,బెల్ట్, షూస్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాలపై ఉన్న మమకారంతో ప్రభుత్వ స్కూల్‌లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు యూనిఫామ్, టై,బెల్ట్, షూస్ అందజేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీలత, పూర్వ విద్యార్థులు మీరా



హుస్సేన్, చెన్నారెడ్డి, పులిగిల్ల రమేష్, వీరమధుసూదన్, కార్తీక్, రమేష్, ఖాజీ మియా, జానీ, కృష్ణ, వెంకటేశ్వర్లు, ఉష, శ్రీను, వెంకన్న, సంపత్‌కుమార్, వెంకన్న, సుమన, విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల వల్ల దెబ్బతిన్న రోడ్లు వెంటనే బాగు చేయించాలి

**-సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం -చర్ల ప్రధాన రహదారి అయినటువంటి ములకపాడు సెంటర్లో రోడ్లు దెబ్బతిని నీళ్లు నిలబడి ఉండటంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుమీద వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి ఐక్య కార్యవరణ కమిటీ గౌరవ అధ్యక్షులు కొమరం దామోదర్ రావు,ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా జాయింట్ సెక్రెటరీ మల్లు దొర పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ... ఇసుక లారీల వల్ల దెబ్బతిన్న రోడ్లను వెంటనే అధికార యంత్రాంగం బాగు చేయించాలని చర్ల నుంచి వెంకటాపురం వెళ్లే రోడ్డుమీద ప్రయాణిస్తే ప్రాణాలకు గ్యారెంటీ లేని పరిస్థితి ఉందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇసక లారీల ద్వారా వచ్చే ఆదాయాన్ని తీసుకుంటుంది కానీ రోడ్లు బాగు గురించి పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరింత పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు కొమరం దామోదరం, మల్లు దొర లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్నిసార్లు హెచ్చరికలు చేసినా స్పందించడం లేదని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేనట్టుగా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ,మ్మర్ల చంద్రయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ ఎలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, సరియం కోటేశ్వరావు, కాక కృష్ణ,గడ్డ రాంబాబు, తెల్లం ధర్మయ్య, కల్లూరి లక్ష్మయ్య చలికాని ఎంకన్న, మోతుకూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలి

**- మణుగూరు మున్సిపాలిటీలో లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13 :**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మణుగూరు మున్సిపాలిటీలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా ప్రతినిరుపేద కుటుంబానికి వర్తింపజేస్తానన్నారు. పినపాక నియోజకవర్గానికి



3500 ఇండ్లు మంజూరువచ్చాయని, మరో 1000ఇండ్లను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చారని ఆయన అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఖచ్చితంగా వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని, బిల్లులు వెంటవెంటనే నేరుగా వారి ఖాతాల్లో జమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో బుధవారం మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వెంకటరామారావు, ఎస్. రమేష్, అనురాధ, వీరభద్రుడు, కె. శ్రీనివాస్, జె.శ్రీనివాసరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**అవగాహన ర్యాలీ...**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో హైస్కూల్ నందు బుధవారం మత్తు పదార్థాల వ్యతిరేక భారత దేశాన్ని నిర్మించడంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పీవీ కాలనీలో మత్తు పదార్థాలు వాడడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన ర్యాలీ చేసి మాదక ద్రవ్యాలల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం వేణు,మస్తానయ్య, వెంకన్న, లక్ష్మీ, సరిత, సుశీల, రాజసింహ, షాహిద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13 :** పనిలో నిబద్ధత, వృత్తి నైపుణ్యత చూపుతూ ఎలాంటి రిమార్క్ లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అంకిత భావంతో పని చేసిన మణుగూరు ఏరియాలోని 9 మంది ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారు. ఈ నెల 15 తేదీన పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏరియా అధికారులు ఉత్తమ ఉద్యోగులను సన్మానించనున్నట్లు మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోర్ల శ్రీనివాస్‌యాదవ్(ఈపీ ఆపరేటర్, పీకే ఓసీ-2), ఎస్కే యాకూబ్ పాషా, (జనరల్ అసిస్టెంట్. పీకే ఓసీ-2), విజయకృష్ణ (సీనియర్ అసిస్టెంట్, పీకే ఓసీ-4), టి. సుదర్శనం(ఈపీ ఆపరేటర్, ఎంఎన్‌జీ ఓసీ), ఉండి సలీంపాషా (వెల్డర్, ఎంఎన్‌జీ ఓసీ), బి. వసంతరావు, (రోప్ స్ప్లిసర్, కేపీయూజీ), టి. నర్సయ్య(జనరల్ అసిస్టెంట్, కేసీహెచ్‌పీ), జి. మనోహర్ ( జానియర్ అసిస్టెంట్, జీఎం ఆఫీస్) ఎం దశరథం ( ఎస్అండ్‌పీసీ)లను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**-ఉత్తమ ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగిగా అన్న అంజేయులు**

మణుగూరు ఏరియా పీకే ఓసీ-2లో ఈపీ ఆపరేటర్‌గా పని చేస్తున్న అన్న అంజేయులు ఉత్తమ ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగిగా ఎంపిక అయ్యారు. ఈ నెల 15న కొత్తగూడెంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్. బలరాం సన్మానించనున్నట్లు మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13 :**

మణుగూరు పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ నూరుద్దీన్,



నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**-సిఐ బి.అశోక్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం నషా ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ బొడ్డు అశోక్ హాజరై మాట్లాడుతూ ... విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాలను సేవించడం వలన యువత ఎక్కువగా చెడిపోతున్నారని, చిన్న వయసులోనే విద్యార్థులు మాదక ద్రవ్యాలు మరియు మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితాన్ని కోల్పోవలసి వస్తుందని తెలియజేశారు. డ్రగ్స్ అమ్మేవారు విద్యార్థులని టార్గెట్గా పెట్టుకొని అమ్ముతున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని మీకు ఏదైనా సమాచారం తెలిస్తే మాకు తెలియచేయాలని తెలియజేశారు.మాదక ద్రవ్య రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సై గణేష్, తెలుగు అధ్యాపకులు. స్టూడెంట్స్ కౌన్సిలర్ కెపిడి వరరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్ రావు, అధ్యాపక అధ్యాపకేతర



సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 13 – ప్రభాతవార్త:

డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంను ఎస్ఆర్కేటీ స్కూల్‌లో త్రీటౌన్ సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, అమ్మినా, కొనుగోలు చేసినా, రవాణా చేసిన చట్టరీత్యా నేరమని, చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ ఎస్సై , హాతీరాం, వెంకటరామరాజు, వైస్ ప్రిన్సిపాల్ సల్మాన్, సిబ్బంది పాల్గొన్నారు.




# పిల్లలు సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి...

**- జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మీ**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 13 – ప్రభాతవార్త:




పిల్లలు చిన్నతనం నుండే సాంకేతిక నైపుణ్యాలు అంది కుర్చొని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ లిటరసీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై కాంప్లెక్స్ స్థాయి రిసోర్స్ పర్సన్ లకు కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో జరుగుతున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రస్తుతము సాంకేతికత అందరికీ అందుబాటులోకి వచ్చిందని, కానీ దీనిని ఉపయోగించి పిల్లల అభ్యసన స్థాయిని మెరుగుపరచుకోవచ్చని సూచించారు. దీనికి అనుగుణంగా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు గణితము సబ్జెక్టులో ప్రవేశపెట్టిన డిజిటల్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశాలను ఎలా బోధించాలో ఈ శిక్షణ ద్వారా నేర్చుకొని వాటిని పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తే పిల్లలు నూతన సాంకేతికతవైపు దృష్టి మరచి భవిష్యత్తులో మంచి అవకాశాలు అందిపుచ్చుకోగలరని తెలిపారు. శిక్షణను నేర్చుకున్న అంశాల మీదనే ఆధారపడకుండా ఉపాధ్యాయులు వారి సొంత మేధస్సును ఉపయోగించి వినూత్నమైన బోధనా పద్ధతులను అవలంబిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అని కూడా అన్నారు. ప్రాథమిక స్థాయి విద్య బలంగా ఉన్నప్పుడే పిల్లలు ఉన్నత స్థాయిలో రాణించగలుగుతారని దీనికై ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వారి శక్తి మేరకు సమర్థవంతంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, రిసోర్స్ పర్సన్‌లు శ్రీనివాసరావు, శంకర్, స్వర్ణకుమారి, రవిబాబు, నరేష్ పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 13 – ప్రభాతవార్త:







కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి పాల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్ జయలక్ష్మీ ప్రారంభించారు. అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకల సందర్భంగా ఎయిడ్స్ అవగాహన గురించి యువతరంలో అవగాహన కల్పించడానికి ఈ బైక్ ర్యాలీని నిర్వహించారు. టీజీఎస్ఏసీ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్థాయిలో డోర్ టు డోర్ ప్రచారంలో ఇది మరింత విస్తృతమైన కార్యక్రమం. యువతను ప్రోత్సహించడానికి పాఠశాల మరియు కళాశాలలు, జిల్లా ఆసుపత్రి ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపస్‌లో రెడ్ రిబ్బన్ కార్యకలాపాల కింద క్విజ్ పోటీ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ మధువరన్. ఎండీ. ఫైజ్‌మోహియుద్దీన్స్ డిప్యూటీ డెమో, ఐసిటిసి నాగయ్య. పిహెచ్‌సి వైద్య అధికారులు, సిబ్బంది తమ వాహనాలతో హాజరయ్యారు.

# స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యం...

**-జిల్లా కేంద్రంలో రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ సమావేశం**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 13 – ప్రభాతవార్త:





రానున్న స్థానిక సంస్థల బలోపేతం కోసమే రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. బుధవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కోఆర్డినేటర్ గంట వినయ్ ముఖ్య అతిథిగా జరిగిన పార్టీ ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ... పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీస్, టీపీసీసీ మెంబర్స్, గ్రంథాలయ ఛైర్మన్, యూత్ జిల్లా అధ్యక్షులు, మహిళా జిల్లా అధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, మైనార్టీ సెల్ జిల్లా, టౌన్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు.

# అని శెట్టి రజిత మృతికి సంతాపం

ఖమ్మం కల్చరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త:

ప్రముఖ స్త్రీ వాద రచయిత్రి, కవయిత్రి అనిశెట్టి రజిత మృతికి పురిమళ్ల ఫౌండేషన్, అక్షరాల త్రోవ సాహిత్య సంస్థ సంతాపం తెలిపాయి. ఈ మేరకు పురి మళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉరిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ రావు, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లో తమ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక రెండు పుస్తకాల సభలో రజిత పాల్గొని ఉత్తేజ పూర్వమైన ప్రసంగం ద్వారా సభికులను ఆలోచింప జేశారని తెలిపారు. వారి మృతి సాహిత్య లోకానికి ముఖ్యంగా స్త్రీ వాద రచనలకు తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి




**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**- ఆగస్టు 27 నుంచి గణేష్ ఉత్సవాలు**

**- విగ్రహాల ఏర్పాటు సమాచారం తప్పని సరిగా అందించాలి**

**- గణేష్ ఉత్సవాలు, వినాయక నిమజ్జనం తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం, ఆగస్టు 13, ప్రభాతవార్త :

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డి.ఆర్.ఓ. పద్మశ్రీ లతో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగనున్నాయని, ఆ రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేస్తుందని, జియో కో ఆర్డినేట్స్ తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు.గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని, త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో అవసరమైన మేర క్రేన్లు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అగ్ని మాపక వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ లు మూసి వేయాలని అన్నారు. జిల్లాలోని డి.ఎల్.పి.ఓ లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ప్రత్యేక పారిశుద్ధ్య చర్యల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని అదనపు కలెక్టర్ అన్నారు. గత ఏడాది మట్టి విగ్రహాలను ప్రోత్సహించిన విధానం ఈ సంవత్సరం కూడా కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.